నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 03 అక్టోబర్ 2023 | www.navatelangana.com

నిజాంపేటలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు హరీశ్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ ఆఫీసు ఎదుట బంజారాలతో కలిసి డ్యాన్సులు చేశారు. నిజాంపేట మండల బీఆర్ఎస్ నాయకులు బాణా సంచాలు టపాకాయలు పేల్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆటోల్లో, బస్సులలో దాదాపు 2 వేల మందిని మండల కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు అమర సేనా రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, సర్పంచులు అనూష, బాల్ నరసవ్వ, ప్రీతి, చంద్రవర్ధిని,గేమ్ సింగ్,అరుణ్ కుమార్,కవిత,ఎంపీటీసీలు లహరి రెడ్డి,బాల్ రెడ్డి, లద్ద సురేష్, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి అందే కొండల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్ కుమార్, నిజాంపేట ఉపసర్పంచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పెద్దమ్మగూడెం, జంగంపేటకు చెందిన పలువురు లబ్ధిదారు లకు రెండో విడతలో భాగంగా గొర్రెలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో బీఆర్ఎస్ రాష్ట్ర నేత, ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, లావణ్య శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం పంపిణీ చేశారు. పెద్దమ్మ గూడెం గ్రామానికి 10 మంది లబ్ధిదారులకు జంగం పేట్ గ్రామానికి ఇద్దరూ లబ్ధిదారులకు గాను ఒక్కొక్కరికీ 21 గొర్రెల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందంర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డిల బృందానికి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, దుర్గేష్ యాదవ్, మంద రమేష్, యాదవ సంఘం ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు..




పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-రేగోడు

పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని దోసపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం దోసపల్లిలో ఇండ్ల పట్టాలు, బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. అదేవిధంగా దోసపల్లి నుండి దుద్దాల రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి గురునాథ్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణ, ఆర్ఐ ఫిరోజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్, రేగోడు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాచోటి సుభాష్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రాధా కిషన్ గుప్తా, జగిర్యాల గ్రామాధ్యక్షులు రమేష్, నాయకులు అమరసింహారెడ్డి, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో..
జంప్ జిలానీలు



జంప్ జిలానీలతో మెదక్ జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి...కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయి. కాంగ్రెస్‌లో కొత్త వాళ్లు చేరడంతో పాత వాళ్లుపార్టీ వీడుతున్నారు. బీఆర్ఎస్‌లోనూ పాత వాళ్లు పోవడంతో కొత్తవాళ్లొచ్చి చేరుతున్నారు. పార్టీ పిరాయింపుల జోరు వల్ల ఆ రెండు పార్టీలోని క్యాడర్ అయోమయానికి గురవుతోంది. మైనంపల్లి కుటుంబం కాంగ్రెస్‌లో చేరి టికెట్లు కొట్టేసే సరికి పార్టీ కోసం పనిచేసిన డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామా చేశారు. నర్సాపూర్‌లోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు టికెట్ రానందున ఆయన సైతం పోటీకి సై అంటున్నారు. స్వతంత్ర్య అభ్యర్థిగానా కాంగ్రెస్ భీ-ఫామ్ మీదనా అనేది తేలాలి.

- బీఆర్ఎస్ టు కాంగ్రెస్
- కాంగ్రెస్ టు బీఆర్ఎస్‌లో చేరికలు
- పార్టీ పిరాయింపులతో క్యాడర్‌లో అయోమయం
- మైనంపల్లి చేరికతో కంఠారెడ్డి రాజీనామా
- నర్సాపూర్‌లో పోటీకి మదన్‌రెడ్డి సై
- కాంగ్రెస్‌లో చేరొచ్చనే ప్రచారం
- కాంగ్రెస్ ఆశావాహులపై బీఆర్ఎస్ గురి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ ముఖ చిత్రం రోజుకో మలుపు తిరుగుతోంది. సంగారెడ్డి, సిద్దిపేటలో రాజకీయ పరిస్థితులు నిలకడగా కనిపిస్తుండగా మెదక్ జిల్లా రాజకీయాల్లో మాత్రం శరవేగంగా మార్పులు జరుగుతున్నాయి. మెదక్, నర్సాపూర్ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పార్టీ పిరాయింపుల వ్యవహారం జోరుగా సాగుతోంది. బుజ్జగింపుల పర్వం కొలిక్కి రాకపోయే సరికి టికెట్లు రాని వాళ్లు పార్టీ మారుత న్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి ఇంకెన్ని చేర్పులు, మార్పులు చోటు చేసుకుంటాయో చూడాలి.

మైనంపల్లి రాకతో తిరుపతిరెడ్డి రాజీనామా

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి డీసీసీ పదవితో పాటు పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఎంతో కాలంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసినా తనకు టికెట్ ఇవ్వకుండా డబ్బు సంచులున్న వాళ్లకు అమ్ముకున్నారంటూ తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ పెద్దలపై ఆరోపణలు చేసి పార్టీకి దూరమయ్యారు. మెదక్ టికెట్ ఆశించిన తిరుపతిరెడ్డి నాలుగేళ్లుగా పార్టీ కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. బీఆర్ఎస్ పట్ల పెరుగుతున్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలిసొస్తే ఎమ్మెల్యే కావాలని ఆశపడ్డ తిరుపతిరెడ్డి ఆశలపై మైనంపల్లి కుటుంబం నీళ్లు చల్లింది. మైనంపల్లి రోహిత్‌రావుకు మెదక్ టికెట్ కన్ఫం చేయడంతో తిరుపతిరెడ్డి అసంతృప్తికి గురై పార్టీని వీడారు. మైనంపల్లి కుటుంబం పట్ల వ్యతిరేకత ప్రదర్శించిన తిరుపతిరెడ్డిని బీఆర్ఎస్ వైపు తిప్పుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పావులు కదిపారు. కాంగ్రెస్ వీడిన తిరుపతిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమంటున్నారు.

మైనంపల్లి ఏడుపాయల రాక వాయిదా

ఢిల్లీలో కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి తండ్రికొడుకులు సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. అక్కడి నుంచి మెదక్ జిల్లా ఏడుపాయల వన దేవత దేవాలయం వరకు భారీ కాన్వాయితో ర్యాలీగా వచ్చి పూజలు చేయాలని ప్లాన్ చేశారు. పెద్ద ఎత్తున జనసమీకరణ చేస్తున్నట్లు ప్రచారం చేశారు. శంషాబాద్‌లో అనుచరులు స్వాగతం పలికారు. మల్కాజిగిరి ప్రాంతంలో పర్యటించిన మైనంపల్లి తండ్రికొడుకులు ఏడుపాయల పర్యటనను వాయిదా వేసుకున్నారు. తిరుపతిరెడ్డి పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన అనుచరులు మైనంపల్లి కార్యక్రమానికి వెళ్లలేదు. పైగా పాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా మైనంపల్లి పట్ల వ్యతిరేకంగా ఉండడంతో ఏడుపాయల కార్యక్రమానికి ఎవ్వరూ పోకూడదని నిర్ణయించారు. దీంతో అధిష్టానం సైతం మెదక్‌లో పరిస్థితుల్ని చక్కబెట్టే వరకు ఆర్భాటాలు చేయకూడదని సూచించినట్లు తెలుస్తోంది. అందుకే ఏడుపాయల పర్యటన ఆగిందనే ప్రచారముంది. మైనంపల్లి అనుచరులు మాత్రం సమయం లేని కారణంగానే ఏడుపాయలకు రాలేదని సర్దిచెబుతున్నారు.

నర్సాపూర్‌లో మదన్‌రెడ్డి పోటీకి సై..

నర్సాపూర్ టికెట్ రాని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని తేల్చారంటున్నారు. సునీతాలక్ష్మారెడ్డి, మదన్‌రెడ్డి మధ్య రాజీ కుదిర్చేందుకు రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రయత్నించారు. సునీతారెడ్డి గెలుపుకు సహకరించాలని మదన్‌రెడ్డిని మంత్రులు కోరారంటున్నారు. అందుకు నిరాకరించిన మదన్‌రెడ్డి పార్టీ భీ-ఫామ్ మీద కాకుండా ఇద్దరమూ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని, ఎవ్వరు గెలిస్తే వాళ్లు బీఆర్ఎస్‌లో కొనసాగుతారనే మెలికి పెట్టినట్లు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడం ఖాయమని కూడా తేల్చిచెప్పినట్లు సమాచారం. అనుచరులతో చర్చించి స్వంతత్ర అభ్యర్థిగానా లేక కాంగ్రెస్ నుంచి పోటీ చేయాలా అనేది నిర్ణయించే అవకాశముం దంటున్నారు. అదే జరిగితే కాంగ్రెస్ నుంచి టికెట్లు ఆశిస్తున్న గాలి అనిల్ కుమార్, ఆకుల రాజిరెడ్డి, అంజేనేయులు ఇతర ఆశావాహులు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారా..? లేక వాళ్లు సైతం కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాదిరే కాంగ్రెస్‌ను వీడు తారా..? అనే మీమాంస కొనసాగుతుంది. మదన్‌రెడ్డి కాంగ్రెస్ వైపు వెళ్లితే కాంగ్రెస్ ఆశావాహుల్ని బీఆర్ఎస్‌లో చేర్చుకునేలా మంత్రి హరీశ్‌రావు పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు.



ఆశాల సమ్మెకు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సంఘీభావం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

గాంధీ జయంతి సందర్భంగా బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సోమవారం ఆశా వర్కర్లకు సంఘీభావం తెలిపారు. వారి సమ్మెకు మద్దతుగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆశా వర్కర్లతో కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 8 రోజులకు ఆశా వర్కర్లు నిరసన తెలిపి, సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అరుణ,స్వరూప, అనూష, కృష్ణవేణి, నాగమణి, మంజుల, జి.మంజుల, కె.మంజుల, కె.సుజాత, రాణి, గిరిజ, అంజలి, సరస్వతి, దేవమ్మ, భాగ్య, లీలావతి పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, కార్మిక సంఘాల నాయకులు కె సత్యనారాయణకు మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సత్యనారాయణను ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి మధుసూదన్‌రెడ్డి, భిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



భక్తులతో కిటకిటలాడిన సిద్ధివినాయక ఆలయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

సంగారెడ్డి జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన రేజింతల్ సిద్ధి వినాయక ఆలయానికి సోమవారం సంకట చతుర్థిని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు సమీప జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి.. స్వామి వారిని దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వామివారికి గరక అభిషేక హరతితో, పూలతో వైభవంగా అలంకరించి.. అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల తీర్థప్రసాదాలు స్వీకరించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

బీజేపీ విధానాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటి సమావేశాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను అప్రజాస్వామికంగా కూలదోసి అనేక రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ వక్రమార్గాలను అనుసరిస్తున్నదన్నారు. రాజ్యాంగంలో మార్పులు తీసుకువస్తూ అనేక చట్టాలను మార్పు చేసి ఎన్నికల విధా నంలో కూడా మార్పులు తీసుకువచ్చి రాజ్యాంగ బద్ధంగా వచ్చిన హక్కులన్నింటిని కాలరాస్తున్నదని విమర్శించారు. జమిలీ ఎన్నికల పేరుతో అధ్యక్ష తరహా పాలన తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగంలో కార్మిక వర్గానికి ప్రజలకు అనేక హక్కులు కల్పించబడ్డాయని ఈ చట్టాల్లో మార్పులు చేసి పెట్టుబడుదారులు కార్పొరేషన్ అనుకూలంగా విధానాలు చేపడుతున్నారని ఫలితంగా కార్మిక వర్గం ప్రజలపై అదనపు భారాలు మోపి వారి జీవన ప్రమాణాలు కూడా దెబ్బతిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అనేక సంవత్సరాల నుండి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసినప్పటికీ ఈ చట్టాన్ని జనాభా జన గనన తర్వాత అమలు చేస్తానని చెప్పడం చట్ట మమ్మల్ని పట్ల మహిళా లోకం పట్ల బిజెపి కున్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి తీవ్రస్థాయిలో పెరిగిపోయాయని వీటన్నింటినీ కప్పిపుచ్చి విశ్వ గురువుగా పేదరికం చాటున ప్రచారం చేసుకోవడం సరైనది కాదన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో అన్ని కులాలు, మతాల సమన్యాయం ఉందని అలాంటి దేశంలో కలిసి ఉన్న ప్రజల మధ్య విభజనలు తీసుకురావడం సరైనది కాదన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా రాజ్యాంగంలోని మౌలిక అంశాలను తొలగించి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని, రాష్ట్రాల హక్కులను హరించివేసి ఫెడరలిజానికి తూర్పు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని రానున్న ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు బుద్ధి చెప్పాలని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, దాసరి కళావతి, సంద బోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, అమ్ములబాల నరసయ్య, శ్రీనివాస్, సనాధి భాస్కర్, అత్తిని శారద, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని కీర్తిశేషులు పట్లోళ్ల కిష్టారెడ్డి నివాసం వద్ద పీకేఆర్ ట్రస్ట్ లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రతీయేడు లాగానే.. ఈసారి కూడా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శంకర్ సెట్, హనుమాన్లు, రాజేష్ చౌహాన్, శంకర్ ముదిరాజ్ తాలూకా సంగం అధ్యక్షులు యాదవరెడ్డి, నరసింహారెడ్డి, పండరెడ్డి, రాజుసెట్, లోకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా 'డబుల్' ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కొల్లూరులో మూడో విడత ఇళ్లు పంపిణీ

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు-క్ట్విక్ట్విలో సోమవారం మూడో విడతగా 6067 డబుల్ బెడ్ రూం ఇండ్లను రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. పారదర్శకంగా డబుల్ బెడ్ రూంల ఎంపిక ప్రక్రియ జరుగుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్రూంలు కట్టిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. జిహెచ్ఎంసీ ద్వారా రూ.9600 కోట్లతో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినట్టు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చేరు నియోజ కవర్గంలో 28 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం సంతోషంగా ఉందన్నారు. అత్యంత ఖరీదైన కొల్లూరు ప్రాంతంలో సీఎం కేసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తమను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ, కలెక్టర్ శరత్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో సోమవారం మహాత్మా గాంధీ 154వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. సత్యం, అహింస పట్ల గాంధీజీ అచంచలమైన నిబద్ధత ప్రపంచంపై చెరగని ముద్ర వేయడంతో పాటు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ దేశానికి,ప్రపంచానికి చేసిన అపారమైన కృషిని ఈ సందర్భంగా వారు మననం చేసుకున్నారు. మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవిం చడంతో పాటు నేటి ప్రపంచంలో ఆయన బోధనలు, సూత్రాల ప్రాముఖ్యతను గీతం ఉన్నతాధికారులు గుర్తుచే శారు. విశ్వవిద్యాలయం తన విద్యార్థులలో ఈ విలువలనుపెంపొందించడానికి, సామాజిక బాధ్యత, సత్యం, అహింసను పోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. ఈ ఏడాది 'ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్' ఇతివృత్తంలో అక్టోబర్ 1న ఉదయం 10-11 గంటల వరకు పరిశుభ్రత కోసం గంట పాటు శ్రమదానం చేయాలని ఇచ్చిన పిలుపు తో గీతం విద్యార్థులు కూడా పాల్గొన్నారు. తమ పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు, వారి కమ్యూనిటీలలో పరిశుభ్రతను ప్రోత్సహించడంలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది. గాంధీజీకి నివాళులర్పించే కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్, స్కూల్ ఆఫ్ ఆర్కిటె క్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్, స్కూల్ ఆఫ్ సైన్స్ పూర్వ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఏ. రామరావు,ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల హక్కుల సాధనకు దేశవ్యాప్త ఉద్యమం

- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, బలహీనవర్గాలకు రక్షణ కరువు
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్
- ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం.. జెండావిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

దళితుల సంక్షేమం, హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా విశాల ఐక్య ఉద్యమం చేపడతామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో 'ఆత్మగౌరవం.. సమానత్వం.. కుల నిర్మూలన' లక్ష్యాలతో కూడిన కేవీపీఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. 1998 అక్టోబర్ 2న కేవిపీఎస్ ఏర్పడిందని.. నాటి నుంచి ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మాణ కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, మాహత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయల సాధనకు పాటుపడుతున్నదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల హక్కులు, సంక్షేమం, రిజర్వేషన్లు, రాజ్యాంగంపై దాడులు చేస్తున్నదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాద అమలుకు పూనుకున్నదన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా.. కుల వివక్ష, అంటరానితనం, లైంగికదాడులు వంటివి రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయన్నారు. వాటిని అరికట్టాల్సిన పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఇష్టారాజ్యంగా కారుచౌకగా అమ్మేస్తున్నదన్నారు. దేశ సంపదను కొల్లగొట్టి అదాని, అంబానీ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. నీతి అయోగ్ పేరుతో సబ్ ప్లాన్ అనేది లేకుండా కేంద్ర బీజేపీ సర్కార్ చేసిందన్నారు. కేవీపీఎస్ పోరాటాలతో ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్మశాన వాటిక స్థలం ఉండాలని జీవో 1235,దళిత గిరిజనులకు 101యూనిట్ల ఉచిత విద్యుత్ జీవో 342, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహం 2.5 లక్షలకు పెంపు జీవో 12లను సాధించుకోవడం జరిగిందన్నారు. దళితుల హక్కులు సంక్షేమం కోసం విశాల ఐక్య ఉద్యమాలు తప్ప మరో మార్గం లేదని అన్నారు. అందుకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సాయిలు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, సంగారెడ్డి పట్టణ కార్యదర్శి కొత్తపల్లి మహేష్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, నాయకులు బస్వరాజ్, సురేష్ ,భానుతేజ, శ్రీనివాస్, సాయి తేజ,రాజేష్, హరీష్, దుర్గాప్రసాద్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సదాశివపేటలో ఆ సంఘం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ... కుల వివక్షత, అంటరానితనానికి వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు తలారి మల్లేశం జిల్లా కమిటీ సభ్యులుటి.సుధాకర్ నాయకులు శ్రీనివాస్, ఆనంద్, సుధాకర్, ఆనందం, రాజు, రైతు సంఘం మండల కార్యదర్శి భూషణం, ఎంపీ ఆర్డీ జిల్లా నాయకులు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ అంబేద్కర్ భవనం ఎదుట కేవీపీఎస్ జెండాను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబాసాహెబ్, అంబేద్కర్, మహత్మ జ్యోతిబాపూల, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయల సాధన కోసం కేవీపీఎస్ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. కాగా దళితుల హక్కులు సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు తప్పా.. మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటి సభ్యులు అరుణ్, శంకర్, సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, అంబేద్కర్ పూలే సేవాసమితి రాష్ట్ర, అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు, రహీం, పండారి, భీమసేన, నర్సింలు, ప్రజాసంఘాల నాయకులు తుకారం, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కంది : నేడు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీయస్)ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బస్టాండ్ వద్ద ఆ సంఘం జెండాను కంది మండల అధ్యక్షులు బి.ప్రభాకర్ ఎగురవ వేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ.. 1998అక్టోబర్ 2న ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. నాటి నుంచి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం, దళితులకు ఉచిత విద్యుత్తుఇవ్వాలని పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, మండల కార్యదర్శి కుమార్, నాయకులు నర్సింలు, బిక్షపతి, రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శేఖర్, సీఐటీయూ నాయకులు శంకరయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.








నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
మంగళవారం | 03 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు అని కాంగ్రెస్ జహీరాబాద్ నియోజకవర్గ చీఫ్ కోఆర్డినేటర్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సంకట చతుర్థిని పురస్కరించుకుని రేజింతల్ ఆలయాన్ని దర్శించుకున్నారు. వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం న్యామతాబాద్, మల్‌కల్‌పాడు, హద్నూర్, రామతీర్థం, గుంజేటి, వడ్డీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యకర్తలతో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. కాగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, విలాస్‌రెడ్డి, మెటల్‌కుంట తిరుపతిరెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి , రేజింతల్ శశికాంత్ రెడ్డి, సిరాజుద్దీన్, బల్వంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రంజిత్, రామతీర్థం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో గాంధీ జయంతి

ముఖ్యఅతిథిగా ఎస్పీ రమణ కుమార్..



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలో ఉన్న జిల్లా జైలులో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రమణ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణ్ చారి పాల్గొన్నారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ.. గాంధీ చెప్పిన అహింస మార్గాన్ని అనుసరిస్తూ, సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. అనంతరం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి భరత్ రెడ్డి, జైలు మెడికల్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, జైలర్ పి.సంజీవ్ రెడ్డి, డిప్యూటీ జైలర్స్, చీఫ్ లీగల్ ఎయిడ్ అడ్వొకేట్ దేవిదాస్ నాయక్ కారాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి..



ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్సులు పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో తొగర్‌పల్లి గ్రామానికి చెందిన యువతీ, యువకులకు ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్‌లను టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ సంగారెడ్డిలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. అనంతరం తొగర్‌పల్లి గ్రామానికి చెందిన యువకులు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్ కుమార్, సందగల్ల ప్రశాంత్, గడ్డమిది అనోక్, ప్రశాంత్, రవీందర్, అభిలాష్, భాస్కర్ ,దేవయ్య, నర్సింలు, శీను, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్, సంతోష్ రెడ్డి, ఎర్రోళ్ల రవి, బుచ్చయ్య, రాజు, ఎలయ్య, కిరణ్, ప్రశాంత్, కిరణ్, ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.



గణపతి చండీ రుద్ర హెూమంలో పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్‌లో సోమవారం జరిగిన గణపతి హవనము, చండీ, రుద్ర హోమంలో డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ శరత్ బాబు, సంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామారావు దేశ్ పాండే, వేద పండితులు, వేద విద్యార్థులు, బ్రాహ్మణులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు శుభాకాంక్షలు..

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కె.సత్యనారాయణకు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారాయణను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మాణిక్యం సత్కరించారు. ఆయనతోపాటు దుర్గా ప్రసాద్ ఉన్నారు.



పదో రోజుకు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె సోమవారానికి 10వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టరేట్ వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. గాంధీజీ స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గత పది రోజులుగా సమ్మె చేస్తున్నా. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను, మధ్యా హ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఖాళీగా ఉన్న అటెండర్ స్వీపర్స్, టెక్నీషియన్స్, వాచ్మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, సంగీత, శాంతమ్మ, తుల్జమ్మ, గంగమ్మ, ఈశ్వరమ్మ, పారమ్మ, సయ్యద్ బేగం, కవిత, ఖైరునిస, లలితమ్మ, లక్ష్మీ, పుణ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలనే డిమాండ్లతో జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీతో వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) నారాయణఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎంఏ అలీమ్, అధ్యక్షులు రవీందర్ షట్కార్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రఫ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రాములు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి జావిద్ మరియు సీనియర్ జర్నలిస్టు విట్టల్, వెంకటేశం, కృష్ణ, నాతేక్ భాయ్, ఆసిఫ్ పటేల్, కౌసర్, నాక్శెట్టి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



'బీసీ రాజకీయ వాటా' కోసం పోరాడుదాం

నవతెలంగాణ-సంగారెడ్డి

'బీసీ రాజకీయ వాటా' కోసం బీసీలు కలిసికట్టుగా పోరాడాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కార్యదర్శి వేణు గోపాల్ అన్నారు. తెలంగాణ సోషల్ ఫోరమ్(టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ రాజకీయ చైతన్య ప్రచార యాత్ర సోమవారం సంగారెడ్డికి చేరుకున్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. 60శాతం ఉన్న బీసీలకు 65 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత వైద్యం, విద్య, ఉపాధి కోసం టీఎస్ఎఫ్ పోరాడుతున్నదన్నారు. ఈ చైతన్య ప్రచార యాత్ర సదాశివపేట నుంచి అసెంబ్లీ వరకు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన అసంబ్లీ ఇంచార్జి సాకేత్, మహిళా నాయకులు లక్ష్మి, అరుణ, టి ఎస్ ఎఫ్ నాయకులు మహిపాల్ కురుమ, కాజాపాషా, ఆంజనేయులు, శివ, అరుణ్ గౌడ్, రాము ముదిరాజ్, రవి నేత తదితరులు పాల్గొన్నారు.

























నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్‌వద్ద రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ సోమవారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచా నికే స్ఫూర్తిదాయకమన్నారు. అహింసా మార్గంలో నడిచి, విజయం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని రామచంద్రాపురం, భారతి నగర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో నాయకులు, అధికారులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు పుష్ప నగేష్ సింధు ఆదర్శ రెడ్డి ఉదయాన్నే గాంధీ, శాస్త్రిల చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములగౌడ్.. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు. ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు తడుక నాగభూషణం ఆధ్వర్యంలో రామచంద్రాపురం పట్టణంలోని కార్యాలయంలో గాంధీ, శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, మోహన్ రెడ్డి, బసవరాజ్, శంకర్, వీరేశం, బుచ్చిరెడ్డి, విశ్వనాథం, గోపాల్, ప్రవీణ, సుజాత, ప్రతాపరెడ్డి, అనంతరెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కార్పొరేటర్లు సింధు, పుష్ప, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి తదితరులు పట్టణంలోని కూడలిలో శుభ్రత పరిశుభ్రత లో భాగంగా విధులన్నీ స్వయంగా శుభ్రం చేసే కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు.

ఐడిఏబొల్లారం : పాత మున్సిపల్ భవనం దగ్గర గల మహాత్మా గాంధీ విగ్రహానికి బొల్లారం మున్సిపాల్టీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, మన్నె సతీష్,రాధ, మేనేజర్ నిర్మలా రెడ్డి, ఆర్వో శ్రీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, వార్డ్ ఆఫీసుర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బొల్లారం అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కొత్వాల్ కృష్ణారెడ్డి, సిద్దు, గోపాల్, శ్రీను తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

బీ.సీ కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పూలమాలలు వేసి స్థానికులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీ చూపిన మార్గంలో యువత ప్రజలు నడిచి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, నాగరాజు, రాములు, దేవయ్య , నాని, నరేందర్, వెంకటేష్, రమేష్, రాజ్ శేఖర్, సందీప, శైలేష్, గని, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల గాంధీ విగ్రహానికి టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా '75 వసంతాల ప్రజాస్వామ్యం- స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి' అనే అంశంపై స్టడీ సర్కిల్ యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మతసామరస్యాన్ని, పరమత సహనాన్ని కాపాడాల్సిన అవసరం ఉన్నదన్నారు. భారతీయులంతా ఒక్కటేనని హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదం ముందుకు తీసుకువెళ్లాలని, వైశ్యమ్యాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే వారి విధానాలను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, నాయకులు విజయానంద్, సింహాచలం, జగన్మోహన్, ఫసిద్దీన్, కృష్ణమూర్తి, రజియొద్దీన్, సాయన్న, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, బీజేపీ సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి ,దోమల విజయకుమార్, ఏబీవీపీ శ్రీకాంత్, సుధాకర్, బిక్షపతి, సూర్య నాయక్, చిన్న ,మాన్సింగ్ ,వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహనికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు.. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు రాము తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఆర్యవైశ్య సంఘం, జోగిపేట మున్సిపాల్టీ ఆధ్వర్యంలో వేరువేరుగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మామిడ్గి గ్రామంలోగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రప్ప, పంచాయతీ సెక్రెటరీ గౌసొద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ జగనాథ్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, ప్రజలు ఉన్నారు.

జిన్నారం : మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాబాయి, శంకరయ్య, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యనగండ్ల నరేందర్,తోట సంజీవ అశోక్ యాదవ్, తోట అశోక్, ప్రవీణ్ చారి ,కంది ప్రవీణ్, నరేష్ యాదవ్, యువకులు నాయకులు పాల్గొన్నారు.

జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ, మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్, మహిపాల్ రెడ్డీ, మోహన్, మంజుల కౌలస్, రంగ అరుణ్, జైరాజ్, కో ఆప్షన్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌తో పాటు నాయకులు, ఎంపీపీ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, నర్సింలు, రాములు, రాథోడ్, గుండారెడ్డి నరసింహారెడ్డి, మహమ్మద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానికంగా ఉన్న గాంధీజీ విగ్రహానికి తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతితో స్వతంత్రాన్ని తెచ్చిన మహానీ యుడు గాంధీజీ అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్కం వీరేష్ గుప్తా, బీసీ సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్, పురం అరవింద్ గుప్తా, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ మహాత్ముడి చిత్రపటానికి తుమ్మపొడి బజ్జమ్మ పూలవ నాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు మండల నాయ కులు రమేష్, నాగులపల్లి లింగం, అల్లిపురం రాములు, మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని 13 గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ- సదాశివపేట

మండలంలోని రేజింతల్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడిల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పంచాయతీ వార్డు సభ్యులు మరియు 70 మంది యువకులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి చింతా ప్రభాకర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మక్సుద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉండకపోవడం.. మరోవైపు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్టు చెప్పారు. ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్‌ను గెలిపించుకుంటామన్నారు. అనంతరం చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఎంతోమంది బీఆర్ఎస్‌లో చేరుతున్నార న్నారు. కాగా వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల రమేష్, ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, నందికంది ఎంపిటిసి సునీత సుధాకర్, సర్పంచులు లక్ష్మారెడ్డి, సంగమేశ్వర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నబి సాబ్, శేఖర్, మిట్టప్ప, రమేష్, పాల్గొన్నరు.

బీరంగూడలో వేద పాఠశాల, వసతి గృహం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆధ్యాత్మికతకు, సనాతన ధర్మానికి పుట్టినిల్లు భారతదేశమని, హిందూ ధర్మ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ ఆధ్వర్యంలో గత మూడ్రోజులుగా పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా ఆశీర్వచనాలు అందజేశారు. మూడు రోజులుగా వివిధ అంశాల్లో వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 150 మంది వేద పాఠశాల విద్యార్థులకు విద్వత్ పరీక్షలు నిర్వహించి, పట్టా సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర అత్యంత క్రియాశీలకమైనద న్నారు. బ్రాహ్మణులకు ఏ దేశంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధి .లోని బీరంగూడ గుట్టపై. అత్యాధునిక



సౌకర్యాలు..దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వేద పాఠశాలను నిర్మించడంతోపాటు వసతి గృహాన్ని ఏర్పాటు చేయబోతు న్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి భూ కేటాయింపు అంశంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ శరత్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ కు విన్నవించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే సొంత నిధులతో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. నిరుపేద బ్రాహ్మణులకు ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, వ్యక్తిగతంగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ అధ్యక్షులు రామకృష్ణ శర్మ, బ్రాహ్మణ సమాజం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ శర్మ, బ్రాహ్మణ సమాజం పటాన్‌చెరు అధ్యక్షులు వాసుదేవరావు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వేద బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డు

- త్వరలో జియాగూడ మీట్ మార్కెట్ తరలింపునకు ప్రణాళిక
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.20 కోట్లతో 160 దుకాణ సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డుని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.20 కోట్ల 46 లక్షల అంచనా వ్యయంతో 160 దుకాణ సముదాయాల నిర్మాణ పనులకు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో రైతులకు, కొనుగోలుదారులకు, వ్యాపారస్తుల సౌకర్యార్థం 2016 లో సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో 14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో మార్కెట్ యార్డును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నాటి నుంచి దశలవారీగా మార్కెట్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామన్నారు. ప్రస్తుతం ఉల్లిగడ్డ, కూరగాయల మార్కెట్ వ్యాపారాలు కొనసాగుతున్నాయని, త్వరలోనే జియాగూడలోని మీట్ మార్కెట్ సైతం ఏర్పాటు చేసేందుకు కృషి



చేస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 160 దుకాణాలతో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు.పెరుగుతున్న వ్యాపారాలకు అనుగుణంగా యార్డుకు 40 ఎకరాల రైల్వే స్థలం అందించాలని మెదక్ పర్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా రైల్వే శాఖకు విన్నవించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే సానుకూల స్పందన వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హారిక, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెటింగ్ శాఖ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా హజరత్ షేక్ సాహా బుద్దిన్ దర్గా ఉత్సవాలు

- జనసంద్రంగా శాఖాపూర్..
- ప్రాచీన కళాకారులను కాపాడుడమే లక్ష్యం : మహమ్మద్ ఖిజర్ యాఫాయీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని శాఖాపూర్ గ్రామంలో హజరత్ షేక్ షాబుద్దీన్ షహీద్ దర్గా ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. గుజరాత్, ఢిల్లీ నుంచి కవాలీ కళాకారులను నిర్వాహకులు పిలిపించడంతో పెద్ద సంఖ్యలో జనాభా తరలివచ్చారు. జహీరాబాద్ నియో జకవర్గంలో పాటు నారాయణఖేడ్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, కర్నాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో శాఖాపూర్ గ్రామం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఖవాలీ కళాకారులతో ఫోటోలు దిగేందుకు యువకులు పెద్దఎత్తున గుమిగూడడంతో నిర్వాహకులు అదుపుచేసేందుకు నానా అవస్థలు పడ్డారు. కాగా డీఎస్పీ వి రఘు సారథ్యంలో పటిష్ట



బందోబస్తును ఏర్పాటు చేసి.. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూశారు.

మూడ్రోజుల పాటు ఉచిత అన్నదానం..

జాతరకు తరలివచ్చిన భక్తులకు మూడ్రోజుల పాటు ఉచిత అన్నదానం నిర్వహించనున్నట్టు ఖీజర్ యాఫై తెలిపారు. ప్రాచీన కళలను కాపాడాలన్న లక్ష్యంతోనే ప్రతీ యేడు ఇక్కడకి ప్రఖ్యాతిగాంచిన కవాలీ కళాకారులను పిలిస్తున్నామన్నారు. గ్రామస్తులు, కమిటీ సభ్యులు అందరి సహకారంతోనే ఇంత పెద్ద ఘనంగా జాతర సాగుతున్నదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
మంగళవారం | 03 అక్టోబరు 2023 | www.navatelangana.com

ఘనంగా గాంధీ జయంతి

వార్డ్ మెంబర్ కిరణ్

నవతెలంగాణ-కౌడిపల్లి



ఘనంగా గాంధీ జయంతి వేడుకలను మండల పరిధిలోని సలాబత్ పూర్ గ్రామంలో వార్డ్ మెంబర్ కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. గాంధీ మహాత్మా విగ్రహానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహ దాత మహేందర్ గౌడ్ శాలువాతో సన్మానించారు .గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పండ్లు స్వీటు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ కిరణ్ మాట్లాడుతూ యువత చెడు దారి పట్టకుండా గాంధీ మార్గంలోనే వెళ్లాలని ఆయన యువతకు సూచించారు . కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, సర్దార్ పాషా, ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షుడు ఫుల్ సింగ్ లింగం గౌడ్ భాస్కర్ నామ్య నాయక్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు

నవతెలంగాణ-నర్సాపూర్



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి టీచర్లు గత 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో సోమవారం నర్సాపూర్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ ,అంగన్వాడీలు ధనలక్ష్మి, నాగరాణి స్వర్ణలత జనాభాయ్ మంజుల, షహనాజ్, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ నర్సాపూర్



జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో నడిచి బ్రిటిష్ వారిని దేశం నుం చి తరిమి వేశారన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డితో పాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్, పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్ లు, పంబాల బిక్షపతి, ఆంజనేయులు గౌడు, నాయకులు సాగర్, శివంపేట్ మండల పార్టీ అధ్యక్షులు, రమణ గౌడ్, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనంపల్లి రాకతో పాత శ్రేణులు కాంగ్రెస్ దూరం

నవతెలంగాణ -పాపన్నపేట

మైనంపల్లి హనుమంతరావు బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠరెడ్డి తిరుపతిరెడి రాజీనామా చేయడంతో పాత కాంగ్రెస్ శ్రేణులు పార్టీకి దూరమయ్యే ఆలోచనలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి వర్గీయులదే పెత్తనం చెలాయిస్తారని పాత కాంగ్రెస్ శ్రేణులకు ప్రాధాన్యత ఉండదనే ఆలోచనలో పాత కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. పాపన్నపేట మండల స్థాయి నాయకులు అయోమయానికి గురవుతున్నారు. మైనంపల్లి హనుమంతరావు వారి తనయుడు రోహిత్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీనితో మెదక్ నియోజకవర్గంలో రాజకీయ ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. ఆదివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి రాజీనామా చేయడంతో ఒకేసారి ఆయన వర్గీయులు అయోమయానికి గురయ్యారు. తిరుపతి రెడ్డి బీ.ఆర్.ఎస్ పార్టీలోకి చేరుతారని ప్రచారాలు జరుగుతున్న సందర్భంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలా కాంగ్రెస్ పార్టీ పార్టీలో ఉండాలా అనే ప్రశ్న వారిని వెంటాడుతుంది. కాంగ్రెస్ శ్రేణులను ఎవరిని కదిలించినా తిరుపతి రెడ్డి ముఖ్యమే కానీ కాంగ్రెస్ పార్టీ వీడితే మా భవిష్యత్తు ఏంటని సందిగ్ధంలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే మైనంపల్లి రోహిత్ వద్ద పాత కాంగ్రెస్ శ్రేణులకు సముచిత స్థానం ఉంటుందో ఉండదోననే సందిగ్ధంలో నాయకులు ఉన్నారు. బీఆర్ఎస్ అసమ్మతి వర్గీయులకే మైనంపల్లి వద్ద సముచిత స్థానం ఉంటుందనే ఆలోచనలో కూడా ఉన్నారు. అధిష్టానానికి కట్టుబడి మైనంపల్లి రోహిత్ వెంట ఉంటారా..? లేదా పార్టీని అభివృద్ధి పరిచిన అధిష్టానం ప్రాముఖ్యత ఇవ్వకపోవడంతో పార్టీకి రాజీనామా చేసిన తిరుపతి రెడ్డి వెంట ఉంటారా వేచి చూడాల్సిందే మరి.

ఏబీవీపీ, బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి మంత్రి హరీష్ రావు వస్తున్న సందర్భంగా ఏబీవీపీ, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. హరీష్ రావు డౌన్డౌన్ కేసీఆర్ డౌన్డౌన్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ఎబీవీపీ, బీజేపీ నాయకులు నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్ మండల బిజెపి అధ్యక్షులు చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ హరీష్ రావు గతంలో ఇచ్చిన హామీలను బీజేపీ నాయకులు అడుగుతారనే భయంతోనే ముందస్తుగా అరెస్టు చేయించారన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. బిజెపి నాయకులను చూసి హరీష్ రావు భయపడుతున్నారన్నారు. ముందస్తు అరెస్టులు సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్, మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి చంద్రశేఖర్, ఏబీవీపీ నాయకులు ప్రశాంత్, ఏ ఎస్ ఐ , జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ మహేష్ , నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

నవతెలంగాణ-చేగుంట



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారని, ముజఫర్‌పూర్‌లో హరిజనుల అభ్యున్నతి కోసం పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు సురేందర్, సిద్ధార్థ, తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, ఆంజనేయులు,సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పులి రమేష్, ప్రవీణ్, బాలు పాలొగొన్నారు.

సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనుల ప్రారంభం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ పరిధి వార్డులలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు సుమారు 70 శాతం పూర్తయ్యాయని సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు. చేగుంట పట్టణ కేంద్రం 8వ వార్డు కదిరి కుంటలో సోమవారం అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం పనులు పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. గ్రామపంచాయతీ నిధులు రూ, 10 లక్షల సిసి రోడ్డు, చిన్నమ్మ ఇంటి నుండి ముజ్జు ఇంటి వరకు, అలాగే రూ, 4 లక్షలు అండర్ డ్రైనేజీ పనులు చేస్తున్నట్టు సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు. వార్డు సభ్యులు రైస్ ఉన్నిసా బేగం, షబ్బీ టీచర్, కోఆప్షన్ సభ్యులు సంద్రుగు రవి, గొట్టాల నరేష్, రాజేష్, క్రాంతి, జాంగిర్, అన్నం రవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలి

నవతెలంగాణ-నార్సింగి



ఆయిల్ పామ్ పంట సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా అధ్యక్షతన గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామ నాయకులు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు అందరూ సమన్వయంతో చేయాల్సిన పనులను గుర్తించి, వాటి కోసం ప్రణాళిక లు చేసుకోవాలని, తద్వారా సుస్థిర మైన ఆస్తులను సమకూర్చుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి 18 సం. పై బడిన వారు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని జాబ్ కార్డు కలిగిన వారు అర్హులన్నారు. ఆయిల్ పామ్ పంటతో రైతులకు అధిక లాభాలు వస్తాయని, ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట సాగుకు పెద్ద ఎత్తున రాయితీ కలిపిస్తుందని, ఆసక్తి కలవారు సంబంధిత అధికారులకు సంప్రదించాలని కోరారు. అనంతరం పంచాయితీ ఈఓ వెంకటేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలు, పండ్ల తోటలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. గాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని గ్రామ సభ తీర్మానం చేసిందని సభా ముఖంగా తీర్మానాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గయ్య, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు కవిత, రేణుక, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ వీఓఏ లు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు





నవతెలంగాణ-కొల్చారం : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంగంపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ బండి సుజాత రమేష్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, తపస్సు ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర వహించారని గాంధీ చేసిన సేవలను వారు కొనియడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రఘురాములు, రవి, రాజేష్, ఎరుకలి లక్ష్మణ్, తపస్ నాయకులు సురేందర్, వెంకటేష్, సిద్ధార్థ, ఆంజనేయులు, రమేష్, ప్రవీణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి : మహాత్మా గాంధీ 154వ జన్మదినం పురస్కరించుకుని మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి చిందం సబిత రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచ్‌లు తమ తమ గాగ్రామ పంచాయతీల్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకుడు మైలారం నర్సింలు, నార్సింగి ఎంపీఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మానేపల్లి వెల్దుర్తి యశ్వంతరావుపేట్ గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు గాంధీజీ కలలుగన్న స్వచ్ఛభారత్ నిర్మించుకుందామన్నారు భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టడంలో కీలక పాత్ర పోషించిన గాంధీజీ అడుగుజాడల్లో నడుచుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన ముఖ్య నాయకుడు గాంధీజీఅని శాంతియుతంగా అహింస మార్గంలో తెల్లదొరలను ఎదిరించి అనేక పోరాటాలు చేసి స్వాతంత్రం సంపాదించారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ మండల ఉపాధ్యక్షుడు మారుతి, చలిమేటి నరేందర్, మహేష్ బండారి ఎల్లయ్య, పంజా పోచయ్య, బండారి రవి, కన్నాపురం బాగా గౌడు, మాసుల వెంకం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు కాగా, మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతిని నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష లక్ష్మీ నరసింహులు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బాబు, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి, నందిగామ ఎంపీటీసీ లద్ద సురేష్ , గ్రామ కార్యదర్శి నర్సింలు, వినయ్, గరుగుల సుధాకర్, గుడ్ల బాబు, కాసుల బాధ రాములు తదితరులు పాల్గొన్నారు









అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయు అధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి
- 22వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మెదక్

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం పేర్కొన్నారు. సోమవారం మెదక్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. రాందాస్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి వినతి ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ గత 22 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం యూనియన్‌తో చర్చలు జరపాలన్నారు. అంగన్వాడీలపై ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. అంగన్వాడీల సమ్మె కారణంగా సెంటర్లలో చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వలన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు జబీన, భారతి, నాయకులు రేణుక, స్వరూప, శ్యామల, తైమీన, సావిత్రి, ప్రమీల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



రేగోడులో....

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిశీలించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బసవరాజ్ అంగన్వాడి ఉద్యోగులతో కలసి గాంధీ విగ్రహానికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆశాల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం
- కండ్లకు గంతలు కట్టుకొని ఆశా వర్కర్ల నిరసన

నవతెలంగాణ-మెదక్

ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం, ఆశాల జిల్లా కార్యదర్శి సావిత్రి పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని తపాల కార్యాలయం వద్ద కొనసాగిన సమ్మెలో భాగంగా మెదక్ రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా, అధికారులే సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా పర్యటనలో మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. చలో కలెక్టర్ ముట్టడి, చలో హైదరాబాద్‌లాంటి కార్యక్రమాలు తీసుకొని సమ్మె పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు స్వప్న, మంజుల, పద్మ, రాణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



రేగోడులో...

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేగోడు మండల ఆశా వర్కర్లు సోమవారం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ప్రభావతి , మంజుల, మరియమ్మ వినోద తదితరులు పాల్గొన్నారు.



గాంధీ ఆశయాలను ప్రపంచ దేశాలు పాటిస్తున్నాయి

- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

నవతెలంగాణ-మెదక్



జాతిపిత మహత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను ప్రపంచ దేశాలే పాటిస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం మహత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్‌లోని గాంధీ చిత్రపటానికి జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తే తప్పకుండ సక్సెస్ సాధిస్తామన్నారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహత్మగాంధీ అని కొనియాడారు. అహింస మార్గంలో ఎటువంటి పనినైనా సాధించవచ్చని, వారు చూపిన మార్గంలో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాలు, గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావరానాన్ని పరిరక్షించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో కేసీఆర్ తెలంగాణా సాధించారు

- **మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**

నవతెలంగాణ-మెదక్



ప్రజాస్వామ్య పద్ధతిలో గాంధీ ఆశయాలను అనుసరిస్తూ సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి అహింస మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళల ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాందాస్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించారన్నారు. మహాత్మా గాంధీకి విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ మహోన్నత వ్యక్తి విగ్రహావిష్కరణలో తోడ్పడిన వారికి ధన్యవాదాలు తెలిపారు. గాంధీ ఆశయాలకు అనుసరిస్తూ అహింసా పద్ధతిలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మునిసిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు రాగి వనజ, జయరాజ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, రాము,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో అగ్రవర్ణాలకే ప్రాధాన్యం

- ఓటమి భయంతోనే నర్సాపూర్ టికెట్ పెండింగ్
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్

నవ తెలంగాణ-నర్సాపూర్



బీఆర్ఎస్ పార్టీలో అగ్రవర్ణాలకే అధిక ప్రాధాన్యం ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో అగ్రవర్ణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు తప్ప, బడుగు బలహీన వర్గాలను పట్టించుకోవడంలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ భూములను అమ్ముతున్నారన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్మలేదని కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాత్రమే ప్రభుత్వ భూములను అమ్ముతున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్‌కు చేసిన అభివృద్ధి శూన్యమని అభివృద్ధి చేయలేదని ఉద్దేశంతో రాష్ట్రంలో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి కేవలం నర్సాపూర్ స్థానాన్ని మాత్రమే పెండింగ్‌లో పెట్టారన్నారు. మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి రాష్ట్రానికి చైర్మన్‌లా కనిపించడం లేదని కేవలం నర్సాపూర్ నియోజకవర్గానికి మాత్రమే మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా కనిపిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి చెందుతామన్న భయంతోనే సీఎం కేసీఆర్‌కు జ్వరం పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేస్తే గౌరవం దక్కలేదని రాజీనామా

- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జయ వెంకటరెడ్డి

నవతెలంగాణ-చేగుంట



ముందు వచ్చిన వారి కంటే తర్వాత వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీ అరుదైన గౌరవం ఇచ్చి, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే చివరికి మనోవేదనను మిగిల్చాయని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జే. వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చేగుంట మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్‌కు తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం సుమారు 30 సంవత్సరాలు కష్టపడి పనిచేసి, ఒక నిబద్ధత గల కార్యకర్తగా పనిచేశానని, కష్టకాలంలో కూడా పార్టీలో కొనసాగామని తెలిపారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఎనలేని కృషి చేశారని, కష్ట కాలంలో పార్టీని ముందుండి నడిపించి జిల్లాలో ఒక బలమైన శక్తిగా నిర్మించిన తీరు, కష్టపడి పనిచేసిన కంట రెడ్డి తిరుపతి రెడ్డికి మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ విషయంలో అధిష్టానం పెద్దలు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్తు లేదని తేటతెల్లమైనదని, డబ్బుల కట్టలకు పైరవీకారులకు టిక్కెట్లు కేటాయించడం జీర్ణించుకోలేకనే తీవ్ర మనస్థాపనతో రాజీనామా చేస్తున్నామని తెలిపారు. పార్టీలో పని చేసిన ఇన్ని రోజులు నాకు అన్ని విధాల సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

దివంగత సోలిపేట రామలింగారెడ్డి జయంతి



నవతెలంగాణ-చేగుంట : చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్‌లో గాంధీ చౌరస్తా వద్ద సోమవారం బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పేదల పెన్నిధి, దివంగనేత సోలిపేట రామలింగారెడ్డి జన్మదిన శుభ సందర్భంగా కేకు కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, నాయకులు పల్లె క్రాంతి కుమార్, అన్నం రవి, కుర్ర లక్ష్మీనారాయణ ,జర్నల్ సింగ్, గుట్టాల నరేష్, అన్నం రవి, రాజేష్ ,మేకల జయరాములు పాల్గొన్నారు.

ఏటీఎం ఉన్నా లాభం సున్నా

నవతెలంగాణ-నార్సింగి



జాతీయ రహదారి 44 పై ఉన్న నార్సింగి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తమ శాఖ వద్ద ఏటిఎంను ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో, అవసరమైనప్పుడు, బ్యాంక్‌కు సెలువు ఉన్నప్పుడు డబ్బులు తీసుకోవడానికి వీలు కలుగుతుందని ప్రజలు సంతోష పడ్డారు. జాతీయ రహదారిపై నుంచి ప్రయాణం చేస్తున్నవారికి సైతం ఉపయోగ పడుతుందని అనుకున్నారు. కానీ, ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. బ్యాంకు సమయాల్లో మాత్రమే ఏటిఎంను తెరుస్తూ, మిగతా సమయాల్లో తాళం వేసి ఉంచుతూ ఏటిఎం ఉండి కూడా ప్రయోజనం లేకుండా చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో, సెలవు దినాల్లో డబ్బులు అవసరమైనప్పుడు ఇబ్బందులు తప్పడం లేవు. డబ్బులు తీసుకోవాలంటే 10 కిలోమీటర్ల ప్రయాణం తప్పడం లేదు. అటు చేగుంట గాని లేదా ఇటు రామాయంపేటగాని వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి. ఈ కాలంలో ఎక్కువ శాతం ఆన్లైన్ పేమెంట్లు జరుగుతున్నా అందరికీ అన్నీ వేళలో సాధ్య పడదు. ఏటిఎం ఉన్నా లాభం లేదని, సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పనికి తగ్గ వేతనం చెల్లించాలి

నవ తెలంగాణ-దౌల్తాబాద్



మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మె 8వ రోజు చేరుకుందని మండల నాయకురాలు నారెడ్డి లక్ష్మి అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు. ఆశాలు ప్రజలకు అనేక రకాల సేవలను అందిస్తున్న ఆశాలకు పనికి తగ్గ వేతనం చెలన్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ మంజుల, సుకన్య, లావణ్య, షహీన్, లక్ష్మి, శాహేదా, రేణుక, రాని, స్వప్న మాదవి, బాలమని, శోభారాణి, రేణుక, సౌందర్య మాధవి, స్వప్న, రాణి రాజేశ్వరి ,కృష్ణవేణి, శ్యామల, కౌసల్య, సమీర్ సుల్తానా రజిత కనక లక్ష్మి రేణుక గోవిందపూర్ లక్ష్మి ఉప్పరిపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చేర్యాల



జాతీయ మీడియా రక్షణ చట్టం,జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేర్యాల జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. అంతకుముందు గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యు జె(ఐ జె యు)సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన చంద్రారెడ్డి మాట్లాడుతూ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేంద్రం రైల్వే పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తాళ్లపల్లి రాజు, చంద్రారెడ్డి, కడుదూరి మహేందర్ రెడ్డి, బాల లింగం, షాబీర్ పాషా, రామ్మోహన్, పిల్లి ఆనంద్, రాజు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి. సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

నవ తెలంగాణ-గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగవ రోజు తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత సంవత్సరం వేతనాలు రూ. 2 వేలు పెంచుతూ జీవో నెంబర్ 8 విడుదల చేయడం జరిగిందని నేటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. పేద విద్యార్థులకు సేవ చేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత పాటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సందీటి రంగారెడ్డి అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీ, అమృత, యాదమ్మ రెహనా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘాల ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

నవ తెలంగాణ -దౌల్తాబాద్



మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ముద్దు బిడ్డ జై జవాన్ జై కిసాన్ స్ఫూర్తి ప్రదాత, స్వాతంత్ర భారత దేశంలోనే అత్యంత నిస్వార్ధ రాజకీయ నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి జన్మ దిన వేడుకలను దేశమంతటా జరపడానికి యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మా శెట్టి నరేష్ గుప్తా, ఆది వేణుగోపాల్, జిల్లా ఆంజనేయులు, శ్రీను, నరేష్, మహేష్, ప్రభు, స్వామి, రజిని కాంత్, శివ, అరుణ్, బోట్క మల్లేశం, మధు, నరేందర్, అబ్బా అశోక్, జిల్లా శ్రీనివాస్ ఆంజనేయులు, గంప రవి, మణికంఠ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-మద్దూరు



గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామంలో ప్రతి వాడ సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పైప్ లైన్లు వేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్, ఎంపిటిసి బోప్ప కనకమ్మ నాగయ్య పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు దాసు మహేందర్, కో ఆప్షన్ మేంబర్ ఎండి పసి మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

స్టీల్ బాటిల్స్ టిఫిన్ బాక్స్‌ల పంపిణీ

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



ఉపాధి హామీ కార్మికులకు మంత్రి హరీష్ రావు చొరవతో స్టీల్ వాటర్ బాటిల్స్, స్టీల్ టిఫిన్ బాక్స్ బ్యాగు లను సోమవారం పంపిణీ చేసినట్లు మిట్టపల్లి సర్పంచ్ వంగ లక్ష్మి నరసింహారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ తెలిపారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి భవిష్యత్తులో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి కార్మికులకు స్టీల్ వాటర్ బాటిల్స్, టిఫిన్ బాక్స్‌లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఉపాధి హామీ కార్మికులు ఇక నుంచి పని చేసే సమయంలో ప్లాస్టిక్ వాడకుండా వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ ఉద్యోగులపై తెలంగాణ ప్రభుత్వం చిన్న చూపు


ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘం నాయకుల ధర్నా

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



ఎస్సీ ఎస్టీ ఉద్యోగులపై తెలంగాణ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కాల్వ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపి అనంతరం మాట్లాడారు. జీవో 2 తీసుకువచ్చి ప్రమోషన్ల విషయంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు. దీనివలన గత నెలలో జరిగిన పి జి హెచ్ ఎం ప్రమోషన్లలో 105 పోస్టులు కోల్పోవడం జరిగిందన్నారు. కాబట్టి జీవో నెంబర్ రెండును రద్దుచేసి జీవో నెంబర్ 5ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కేమ్మసారం రవీందర్, అసోసియేషన్ అధ్యక్షులు హేమచందర్, సత్య కృష్ణ, పార్థసారథి, లక్ష్మణ్, శంకర్ నాయక్ ,మల్లయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


రామలింగారెడ్డి స్ఫూర్తితో దుబ్బాకలో గులాబీ జెండా ఎగరేద్దాం



నవ తెలంగాణ- దుబ్బాక : దుబ్బాకలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేవనెత్తిన గొప్ప ఉద్యమకారుడు రామలింగారెడ్డి. ఆయన పోరాడిన ఉద్యమ స్ఫూర్తి తో వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో గులాబీ జెండా ఎగరేద్దాం" అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలతో కలిసి కోమటిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి హాజరైనారు.

పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

నవతెలంగాణ-మర్కుక్



పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగ మ్మ రాంచంద్రం యాదవ్‌లు అన్నారు. సోమవారం పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిని భారతమ్మ కు రూ.22 వేల సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆపన్న హస్తాన్ని అందిస్తూ పేదలకు అండగా నిలుస్తూ, నిరంతర సేవలను కొనసాగిస్తున్నదని తెలిపారు. మర్కుక్ అచ్చంగారి సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఎంపీటీసీలు గోలి నరేందర్, ధనలక్ష్మి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య, పత్తి రమేష్, మహేశ్ తదితరులున్నారు.

చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : దౌల్తాబాద్‌లో పాపన్న గడ్డ చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆది వారం రాత్రి రైతు తుమ్మల నరసమ్మ, నరసయ్యలు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ బోటుక తిరుపతి యాదవ్, తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు దాకొల్ల లక్ష్మి బాగా గౌడు జ్ఞాపకార్థం మేరకు డాకొల్ల ఆంజనేయులు గౌడ్, లక్ష్మి సేవా కేంద్రం యజమాని తుమ్మల లాలు బాబు సంతోష్, బోనాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల్లో గాంధీ జయంతి వేడుకలు













నవ తెలంగాణ-సిద్దిపేట : గాంధీ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ క్రియేటివ్ నేతలు రేకులపల్లి లింగారెడ్డి, తాళ్ల శ్రీనివాస్, చాడ అశోక్ రెడ్డి, వి.శ్రీనివాస్, శ్రీకాంత్, కల్లెపల్లి శ్రీనివాస్, ముంద్రాతి రమేష్, ఐత శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.కాగా 18వ వార్డు హనుమాన్ నగర్‌లోనిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో సీతాభాలు, కిషన్, సురేందర్, అభి, అరవింద్, బాలరాజు, నరేష్, ముత్తి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో

నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్, ఎన్వైకే ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్, వాలంటీర్స్ పాల్గొన్నారు .

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి సర్పంచ్ జనార్దన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోప్ప కనకమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్ ,పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు దాసు మహేందర్, కో ఆప్షన్ మెంబర్ పసి మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు : జాతిపిత మహాత్మా గాంధీజీ 154వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మెన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు రహీం పాషా, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : గాంధీజీ జయంతిని పురస్కరించుకొని చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో గాంధీ విగ్రహంతోపాటు చిత్రపటాలకు సర్పంచ్‌లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, పద్మశాలి సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షుడు దూడం వెంకటేశం వేరువేరుగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్ : దేశ స్వతంత్ర ఉద్యమంలో దేశానికి సేవ చేయడంలో గాంధీ సేవలు మరువలేనివని డిపిఓ దేవికా దేవి, అర్బన్ మండల ప్రజా ప్రతినిధులు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల, మిట్టపల్లి, ఏన్సాన్పల్లి, ఎల్లుపల్లి గ్రామాలలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో గ్రామ సమస్యలపైన చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు సర్పంచులు తన్నీరు రేణుక శ్రీనివాస్, వంగ లక్ష్మి ,రవీందర్ గౌడ్, జయ శ్రీ రమేష్ ,పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, ఉపసర్పంచ్ సంతోష్, కేకే రావు, ఎంపీటీసీ మమతా యాదగిరి, అర్బన్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, మర్కుక్ అచ్చంగారి సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఎంపీటీసీలు గోలి నరేందర్, ధనలక్ష్మి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య సూపరింటెండెంట్ ప్రభాకర్‌లతో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌లు దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎర్రబాగు అశోక్,సారథిలు, ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా, పుట్ట మంజుల నర్సింలు బీఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్ అద్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యాలయంలో నాయకులు బమొర్సు శ్రీనివాస్ రెడ్డి, పత్తి రమేష్,మహేష్,సంతోష్,తదితరులున్నారు.

పిఆర్‌సీ పెంచుతామనడం విడ్డూరం





నవతెలంగాణ-తొగుట

వివిధ శాఖల ఉద్యోగులతో ముడిపెట్టి పిఆర్‌సీ పెంచుతామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని అంగన్వాడీ ఉద్యోగులు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు చేస్తున్న 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని భారం తగ్గించి, కనీస వేతనం రూ.26 వేల చెల్లించాలని డిమాండ్ చేస్తే వివిధ శాఖల ఉద్యోగులకు పెంచే పిఆర్‌సీతో మాకు ముడిపెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. వారికి పీఆర్సీ ఇస్తే భారీగా వేతనాలు పెరుగుతాయని మాకు పిఆర్సీ ఇస్తే పెరిగే వేతనం ఎంత అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు వసంత, అనిత, మాధవి, శ్యామల, బాలమని, జ్యోతి, స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ,ఆశాల సమ్మెకు మద్దతు

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్న అంగన్ వాడీ,ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తొగుట మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్ వాడీ, ఆశల సమ్మెకు మద్దతు తెలిపిన అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 22 రోజులుగా అంగన్ వాడీ ఉద్యోగులు, 8 రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సూచించే ప్రతి పనినీ చేస్తూ ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై చర్చలు జరపకుండా తాత్సారం చేయడం సరి కాదన్నారు.'ప్రజల అవసరాలను తీర్చడంలో అంగన్ వాడీ,ఆశా వర్కర్ల పాత్ర వెలకట్టలేనిదని, ప్రభుత్వం నిరంకుశ వైఖరి మూలంగా న్యాయపరంగా వారికి రావాల్సిన ప్రయోజనాలు దక్కడం లేదని ధ్వజమెత్తారు. ఈ కార్ర్యమంలో ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, నాయకులు మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,విజయ్ పాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెపాక తిరుపతి,కిసాన్ సెల్ అధ్యక్షుడు సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల కృష్ణ,దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, రాయాపోల్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాన్ని కూల్చివేసిన దళితులు

తమ భూమి తీసుకుని వేరే భూమి ఇస్తామని ఇవ్వకపోవడంతో కూల్చివేత

పల్లె ప్రకృతి వనాలని కూల్చివేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్యదర్శి

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె పకృతి వనాన్ని గ్రామానికి చెందిన కొంతమంది దళితులు కూల్చివేశారు ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ తమ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ దళితులకు భూమి ఇచ్చారన్నారు. అట్టి భూమిని అధికారులు పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి తమ భూమిని తీసుకొని తమకు వేరే దగ్గర భూమి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని వారు తెలిపారు. తమ భూమిని తమకు ఇవ్వాలని పల్లె ప్రకృతి వనాన్ని కూల్చివేసినట్లు వారు తెలిపారు పల్లె ప్రకృతి వనంలో దళితులు గుడిసెలు సైతం వేశారు ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌ను వివరణ కోరగా గత మూడు సంవత్సరాల క్రితం గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ అధికారులు స్థలాన్ని చూపించినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు చూపించిన స్థలంలోనే పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన దళితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఎన్నికల ప్రకటన వెలువడక ముందే రెవిన్యూ డివిజన్ చేయాలి

చేర్యాల రెవెన్యూ డివిజన్‌కు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అడ్డంకి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్. రాజారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



ఎన్నికల ప్రకటన వెలువడక ముందే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జనగామ మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ చేర్యాల పట్టణ కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 22వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సీపీఐ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి, సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ డివిజన్ ఏర్పాటుకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అడ్డంకిగా మారాడన్నారు. గతంలో తాలూకా కేంద్రంగా, 261 నియోజకవర్గ కేంద్రంగా ఘన కీర్తి కలిగిన చేర్యాల నేడు కనుమరుగై పోయి అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని అశాస్త్రీయంగా విడదీశారన్నారు. ప్రజలు రెవెన్యూ డివిజన్ కోసం పోరాటం చేస్తుంటే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో సీపీఐ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ దీక్షలలో జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్,కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, కిష్టపురం లక్ష్మణ్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, వలబోజు నరసింహ చారి, జంగిలి యదగిరి, పొన్నబోయిన మమత, గూడెపు సుదర్శన్, కర్రె అంజనేయులు, సకినాల బాలరాజు, తిగుళ్ల కనకయ్య, దండబోయిన వెంకటేష్, గజ్జల సురేందర్, సిద్ధిరాం భద్రయ్య, పర్వతం చంద్రయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, శిగుల్ల నరేష్, బింగి లింగం, దండబోయిన కనకయ్య, గూడెపు పెంటయ్య, బూరుగు సత్తయ్య, నూనె శేఖర్, చేర్యాల బాలయ్య, సకినాల బాలరాజు, శెట్టె ఐలయ్య తదితరులు కూర్చున్నారు. వారికి పవన సూత భజన మండలి అధ్యక్షులు తడక లక్ష్మణ్, కార్యదర్శి కల్కి రమేష్, కోశాధికారి పెద్ది రమేష్, బర్రె శ్రీనివాస్ రెడ్డి, శేరి బాల నారాయణ, పెద్ది తిరుపతి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సిద్ధి లింగం, టీడీపీ మండల అధ్యక్షుడు కురారం బాలనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణ రెడ్డి, సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, బోయిని మల్లేశం, జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్ పట్టణ కన్వీనర్ తాడెం ప్రశాంత్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఊరూరా బెల్టు షాపులతో మహిళల ఉసురు తీస్తున్న ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



తెలంగాణ సాధించుకొన్న తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఊరూరా బెల్టు షాపులు తెరిచి మహిళల ఉసురు తీస్తుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకొని తొగుట మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏ గ్రామంలో చూసినా విచ్చల విడిగా బెల్టు షాపులు తెరిచి పేద, మధ్యతరగతి కుటుం బాల జీవితాలు ఛిద్రం చేస్తున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని, బంగారు తెలంగాణాలో అర్ధరాత్రి పాలు దొరకవు కానీ మద్యం మాత్రం విరివిగా లభిస్తుందని మండిపడ్డారు. క్వాటర్ సీసా దొరకడానికి పగలు రాత్రి తేడా లేదని, బెల్టు షాపులకు తలుపులు బార్లా తెరిచి ఉంచుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో మద్యానికి బానిసైన వ్యసనపరులు మహిళలు తాళిబొట్లు అమ్ముకొనే దుస్థితి నెలకొందని, దేశానికి దిశ దశ చూపాల్సిన నేటి యువత మద్యం మత్తులో మునిగి తేలేలా వారి జీవితాలతో చెల గాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, టిపిసిసి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, ఐఎన్టీయూసీ దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు చిక్కుడు బాలమల్లు, నాయకులు మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి, విజయ్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల కృష్ణ,కిసాన్ సెల్ అధ్యక్షుడు సిద్ధి శ్రీనకర్ రెడ్డి, కాసర్ల నర్సింలు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట



నవతెలంగాణ-నంగునూరు

మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి హరీష్ రావు పెద్దపీట వేస్తున్నారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని అంక్షాపూర్, నర్మెట, రాజగోపాల్ పేట గ్రామాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేప పిల్లలు మంజూరు చేసిందన్నారు. ఆయా గ్రామ సర్పంచ్‌లతో కలిసి ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పినకేశి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ అజీజ్, ఎలా రాజేంద్ర,మండల కోఆప్షన్ సభ్యుడు, ఎం.డీ.రహీం పాషా, నాయకులు పుప్పాల నారాయణ, నరోత్తం రెడ్డి, రంగు రాజు గౌడ్, కమల్ షరీఫ్, పరమాండ్ల మహేష్, రవీందర్ రెడ్డి, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని కాపాడుదాం



నవతెలంగాణ-నంగునూరు

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జడ్పీటీసీ తడిసిన ఉమా అన్నారు. సోమవారం జేపీ తండా గ్రామంలో మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ క్యారేజ్ డబ్బా, స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ బిక్షపతి నాయక్,ఉప సర్పంచ్ అంజనేయులు, ఎంపీటీసీ ఎడ్ల జ్యోష్న నరసింహ్మా రెడ్డి,పంచాయతీ కార్యదర్శి కుమార్, అంగన్వాడీ టీచర్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

నియంత ప్రభుత్వాలకు చరమగీతం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్



నవ తెలంగాణ-రాయపోల్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నియంత పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పక సుధాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు కూడా ప్రజలను పీడిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయన్నారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యునికి పెనుబారంగా మార్చి నిలువు దోపిడీ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య మండల ప్రధాన కార్యదర్శి ఎండి సాజిద్, ఇప్ప మల్లేశం,ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి,అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, దుర్గాప్రసాద్,సోషల్ మీడియా అద్యక్షులు రమేష్,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు మంద కరుణాకర్,సీనియర్ నాయకులు కిష్టరెడ్డి, బాబు,రవీ,గ్రామ అధ్యక్షులు స్వామీగౌడ్, నర్సింలు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి



నవతెలంగాణ-నంగునూరు

పార్టీలకతీతంగా సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు అధ్యక్షత వహించారు. పాలక వర్గ సభ్యులు, ప్రజలు గ్రామాభివృద్ధికి సలహాలు సూచనలు చేశారు. పదవి కాలం పూర్తి అవుతున్నప్పటికీ చేసిన పనులకు బిల్లులు రావడం లేదని సర్పంచులు ఏకరవు పెట్టారు .పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీ పథకాలపై కార్యకర్తలు కలిసికట్టుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ స్కోర్ చైర్మెన్ సంగమేశ్వర్ సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు రమేష్ జోషి ఆధ్వర్యంలో గాంధీచిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ పథకాలన్నీ కల్లబొల్లి మాటలకే పరిమితం అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి.. పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ నారాయణ గౌడ్, ఉమ్మడి రేగోడు మండల మాజీ జెడ్పీటీసీ ఏఎంసీ చైర్మన్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకరప్ప, వట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు దిగం బరావ్, గోపాల్ రెడ్డి, సురేష్, విశ్వాసి పాల్గొన్నారు.

జిన్నారంలో భారీ అన్నదానం

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల కేంద్రం లో మైత్రి యువసేన మండపం వద్ద నీలం మధు ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎమ్ ఆర్ యువసేన నాయకులు మురళి యాదవ్, శ్రీనివాస్, గడ్డపోతారం ఎంపీ మాణిక్యరావు, కొరివి రామముదిరాజ్, నల్తూరు పర్వతాలు, ఉట్ల సుంకరబోయిన మహేష్ ,రాళ్లకత్వ వినోద్, మంగంపేట్ పంబాల గణేష్ , లక్ష్మీగూడం గూడెం భవాని అశోక్, రాము,సురేష్,భాస్కర్, ఇమామ్ నగర్ బాలకృష్ణ, రాయని మల్లేష్,మన్నే రఘు,ఎండి సిద్ధిక్,యువజన సంఘం సభ్యులు అశోక్ చారి,శ్రీకాంత్ గౌడ్, వినోద్, మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆసియా క్రీడల్లో బుదేరా డిగ్రీ కళాశాల విద్యార్థికి కాంస్య పథకం

నవతెలంగాణ-మునిపల్లి



చైనాలో జరుగుతున్న ఆసియా కప్ క్రీడల్లో మునిపల్లి మండలం బుదేరా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల చెందిన అగసర నందినికి కాంస్య పథకం లభించినట్టు కళాశాల ప్రిన్సిపల్ అరిఫా తెహసిన్ ఆరా, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి తెలిపారు. భారత్ నుండి హెప్టాథాలన్ విభాగంలో నందిని కి కాంస్య పథకం లభించిన మొదటి వ్యక్తి కావడంతో కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



నిర్మాణం పూర్తైన సీసీరోడ్డు పరిశీలన

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపల్ పరిధిలోని ఐడీఏ కాలనీ బ్యాంక్ చౌరస్తా నుంచి ప్రతాప్‌రెడ్డి విగ్రహం వరకు ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకుని సోమవారం నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన రోడ్డును మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి పరిశీలించారు. ఇకనుంచి భారీ వాహనాలన్నీ ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య ,యువనాయకులు బసీర్ , శ్రీశైలం, చిరంజీవి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 9వ సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీఎంకె యువసేన సభ్యులు పాల్గొని హాస్పటల్ సిబ్బందికి, రోగులకు, బాటసారులకు అన్నదానం చేశారు.



ఘనంగా వినాయకుడి నిమజ్జనం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండల పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమం సర్పంచ్ అంతి రెడ్డి గారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పులతో డోలు వాయిద్యాలతో.. డీజే పాటలతో యువతీ యువకుల ఆటపాటలతో అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలం పాటలో రూ.10 లక్షల 8 వేలకు సర్పంచ్ ధరణి అంతి రెడ్డి కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

జంగంపేట గణనాధుని లడ్డుకు రికార్డు ధర



నవతెలంగాణ-జిన్నారం

మండలం పరిధిలోని జగంపేట గ్రామ హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు ప్రసాదం రికార్డు ధర పలికింది. గతంలో గ్రామంలో ఎప్పుడూ లేని విధంగా లక్ష నూట పదహారు (1,00,116) రూపాయలకు గ్రామ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. లడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంగంపేట గ్రామస్తులు నిర్వాహకులు పాల్గొన్నారు .స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు.

కొడకంచి లో ఘనంగా గణేష్ నిమజ్జనం

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని కొడకంచి గ్రామంలో వీ ఆర్ వన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి,ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ,వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, అమీన్ పూర్ మున్సి పాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్,ఎస్ సి సెల్ వైస్ ప్రెసిడెంట్ జయశ్రీను, కొడకంచి యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగానే గణేష్ శోభాయాత్ర, ప్రత్యేక పూజా కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలో నేడు(మంగళవారం) ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసునట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశి కుమార్ తెలిపారు. కేసీఆర్ పాలనలో పట్టణాలు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. కాబట్టి మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గెలిపించాలని కోరారు.

స్వచ్ఛతా.. శ్రమదానం, పరిశుభ్రతపై కార్యక్రమం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ ఆధ్వర్యంలో స్వచ్ఛత పరిశుభ్రత శ్రమదానం అంశాలపై ప్రత్యేకంగా సమావేశాన్ని గాంధీ జయంతి నేపథ్యంలో నిర్వ హించారు. ఈ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు లింగం, శ్రీనివాస్ యాదవ్, నర్సింగ్ రావు, రమేష్, ఆంజనేయులు, నిఖిల్, బంటి, నర్సింలు, పాషా, కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కండ్లు తెరిపించు బాపూజీ..

గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించిన అంగన్వాడీలు, ఆశాలు..

'ఓ జాతిపిత మహాత్మా గాంధీజీ.. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వ కండ్లు తెరిపించి.. మాకు న్యాయం చేయు' అని కోరుతూ అంగన్వాడీలు, ఆశా వర్కర్లు సోమవారం గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు. గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ఈ కబోది ప్రభుత్వానికి మా బాధలు కనిపించేలా జ్ఞానోదయం కలిగించు అంటూ వేడుకున్నారు. సమ్మె విచ్ఛిన్నానికి కుతంత్రాలను వదిలి.. తమతో చర్చలు జరిపేలా కండ్లు తెరిపించూ అని కోరుకున్నారు.

















నవతెలంగాణ-సంగారెడ్డి

'ఓ జాతిపిత మహాత్మా గాంధీజీ.. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వ కండ్లు తెరిపించి.. మాకు న్యాయం చేయు' అని కోరుతూ అంగన్వాడీలు సోమవారం గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు. గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ఈ కబోది ప్రభుత్వానికి మా బాధలు కనిపించేలా జ్ఞానోదయం కలిగించు అంటూ వేడుకున్నారు.

సమ్మెలో భాగంగా సంగారెడ్డిలోని స్థానిక తహసీల్దార్ కార్యా లయం నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి.. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. అంగన్వాడీ సమ్మెపై ప్రభుత్వం స్పందించి.. సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించా లన్నారు. అలా కాకుండా సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు అంగన్వాడీ సెంటర్లు బంద్ పెడితే రాని ఇబ్బందులు.. ఇప్పుడు ఎలా వస్తున్నాయంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరా రు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్య క్షురాలు శశికళ, వీరమాణి, వరలక్ష్మి, శారదా, రజిత, విజయ, ల క్ష్మి, సమీరా బేగం, విజయ, లక్ష్మి, మంజుల, సుజాత, వరలక్ష్మి , తదితరులుపాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి శాస్త్రి రోడ్డు మీదుగా గాంధీచౌక్ వరకు అంగన్వాడీలు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ మాటాడుతూ.. గత 22 రోజులుగా అంగన్వాడీలు, 8 రోజు లుగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించికపోవడం సరికాదన్నారు. సంక్షేమ పథకాల్లో ముఖ్య పాత్ర పోషిస్తున్న వారినిన చిన్నచూపు చూడడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. అంగన్వాడీల, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సంగీత, లక్ష్మి, ఇందిరా, విజయలక్ష్మి మహేశ్వరి, మౌనిక, కల్పన, అనురాధ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శశి కళ, స్వప్న స్వరూప, మాధవి, శోభా, శ్రీవాణి పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి.. అనంతరం మహాత్మా గాంధీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ అనిత, బాలమణి, యాదమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు

రామచంద్రాపురం : పట్టణంలోని అమీన్పూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గల గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిల్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేనియెడల ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు కల్పన, పద్మ, సుజాత, శమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి ఆశా వర్కర్లు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి.. తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని యెడల సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి అంగన్వాడీ, ఆశా వర్కర్లు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అంగన్వా డీల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదన్నారు. ఆశా కార్యకంల సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఇందిరా, అరుణ, శేకమ్మ హిమా బిందు, శోభారాణి, జ్యోతి, సుమిత్ర సావిత్రి ప్రమీల, ఆశా కార్యకర్తలు యశోద, రేణుక, మనెమ్మ, మరియా, శిరీష, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : సమస్యలు పరిష్కరించాలని రామచం ద్రపురం మండల పరిషత్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ నిరసనలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నాయిని నర్సింహ్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని.. లేనియెడల తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలు కల్పన, సుజాత, శమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి.. సీఎం కేసీఆర్ మనస్సు మార్చి.. తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కదిరాబాద్ అంగన్వాడీ సెక్టర్ అంగన్వాడి టీచర్స్ జయమ్మ, జయభారతి, అంజమ్మ, అనుషమ్మ ఆశ వర్కర్లు గంగామణి యాదమ్మ సుమిత్ర, నీరజ, సీఐటీయూ నాయకులు జనార్ధన్, దాసయ్య శివయ్య, జయరాం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించబోం..







నవతెలంగాణ-కంది

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను విరమించబోయేది లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ఎదుట సోమవారం జరిగిన ఆశాల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది ఆశా వర్కర్లు గత 18 ఏండ్ల నుంచి పని చేస్తున్నారని.. అయినప్పటికీ వారికి కనీస వేతనం ఇవ్వకపో వడం సరికాదన్నారు. గర్భిణీ బాలింతలు, చిన్నపిల్లలకు సేవలు చేయడంతోపాటు.. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి.. పని చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో యాదమ్మ సుమలత ,దేవమ్మ ,సులోచన ,సవిత, సావిత్రి, హేమలత, ఉమా, శోభారాణి ,కవిత ,వినోద, మనమ్మ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సంద ర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆశా, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏసుమనీ, రూప, పద్మ, విఠలమ్మ, శోబా, అనిత, శమదేవి, విజయ లక్ష్మి, ఆశా వర్కర్లు గీత, హైమవతి, మాధవి, వైష్ణవి, వీరమని, సరిత, లక్ష్మి వనజ పాల్గొన్నారు.

జహీరాబాద్ : అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. 22వ రోజుకు సమ్మెలో భాగంగా సోమవారం శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తా మన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సబితా, షాహీదా బేగం, నాగమణి, విజయలక్ష్మి, వసీమ, సుశీలమ్మ పాల్గొన్నారు.

ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కేసిఆర్ దే..

- తప్పులు సరిదిద్దుకుందాం.. గులాబీ జెండా ఎగరేద్దాం
- మంత్రి హరీశ్‌రావు
- దుబ్బాకలో ఐఓసి భవన సముదాయం, రామలింగారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ- దుబ్బాక

ఎవరిని ట్రిక్కులు చేసినా.. హ్యాట్రిక్ కొట్టేది కేసిఆర్ సర్కారే నని రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని, కాంగ్రెస్,బీజేపీ లకు జాకీలతో లేపినా గెలిచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో రూ. 17 కోట్ల (ఎస్‌డిఎఫ్ నిధులు)తో నిర్మించిన ఐఓసి భవన సముదాయాన్ని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం, వీడియో కాన్ఫరెన్స్ హాల్, మీటింగ్ హాల్, రెవిన్యూ, పంచాయితీ రాజ్,ఫారెస్ట్ శాఖలకు సంబంధించిన కార్యాలయాలను ఎమ్మెల్యే,ఎంపి,జెడ్పీ చైర్ పర్సన్, కలెక్టర్,అదనపు కలెక్టర్ తో ప్రారంభింపజేసి పరిశీలించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద ఏర్పాటుచేసిన దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ,మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, రామలింగారెడ్డి సతీమణి సోలిపేట సుజాత, కుమారుడు సతీష్‌రెడ్డిలతో కలిసి మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన "సోలిపేట రామలింగారెడ్డి -పేద ప్రజల పేగు బంధం" సభలో మంత్రి మాట్లాడారు.సీఎం కేసీఆర్ ఆశీస్సులతో రామలింగారెడ్డి దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు.ఆయన వేసిన పునాది పనులకే ఇప్పుడున్న ఎమ్మెల్యే రిబ్బన్లు కట్ చేస్తున్నాడని,గెలిచిన మూడేళ్ల నుండి దుబ్బాకకు ఒక్క కొత్త పనిని తెచ్చిన దాఖలాల్లేవని ఎద్దేవా చేశారు.రామలింగారెడ్డి చెమట చుక్కలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 100 పడకల ఆసుపత్రి, కేసిఆర్ స్కూల్ ఐఓసి భవనం,వెజ్ నాన్ వెజ్ మార్కెట్,రామసముద్రం చెరువుకట్ట సుందరీకరణ ఇలా ఎన్నో నిదర్శనమన్నారు. రామలింగారెడ్డి వలే కష్టపడాలని, ఉపఎన్నికల్లో జరిగిన పొరపాటును సరిదిద్దుకొని వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో గులాబీ జెండాను ఎగరవేయాలన్నారు.

సతీష్‌ను రాజకీయంగా నిలబెడతా... అది నా బాధ్యత

రామలింగారెడ్డి తనకు ఆత్మీయ ఉద్యమ సహచరుడని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఇందిరాపార్క్ వద్ద,మనోహరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద తామిరువురం కలిసి రోజుల తరబడి ఉద్యమించామని మంత్రి హరీష్ రావు గుర్తుచేశారు. ఆంధ్ర పాలకులు తమను ఎన్నో నిర్బంధాలకు గురిచేసి ఇబ్బందులు పెట్టారన్నారు.సుజాతక్క తన తోబుట్టువని, వారి కుటుంబానికి అండగా ఉండి రామలింగారెడ్డి కుమారుడు సతీష్ రెడ్డి ని రాజకీయంగా నిలబెడతానని.. అది తన బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ లోనే ఉంటాం..

కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని.. తాము ఏ పార్టీ లోకి మారడం లేదని, రామలింగారెడ్డి నమ్ముకున్న సీఎం కేసీఆర్ సారథ్యం వహిస్తున్న బీ.ఆర్ఎ.స్ లోనే ఉంటామని, ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని సోలిపేట సుజాత, కుమారుడు సతీష్ రెడ్డిలు మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ అస్క రవి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి,భూంపల్లి మనోహర్ రావు, మామిడి మోహన్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి,ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,కౌన్సిలర్లు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఫారెస్ట్, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.



మన సేవలు ఎల్లలు దాటుతున్నాయి

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు
- సిద్దిపేట సేట్లు బ్రాండ్ అంబాసిడర్స్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వారి సేవలు ఎల్లలు దాటుతున్నాయని, హనుమాన్ స్వాములకు భిక్ష పెట్టడం ఇక్కడినుండే ప్రారంభమైందని, మంచుకొండల్లోని అమర్నాథ్, కేదారినాథ్ యాత్రికులకు భోజనాలు అందిస్తున్నామని, త్వరలోనే అయోధ్యలో కూడా భోజనాలు అందించబోతున్నామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో ఏడు కోట్ల నిధులతో నిర్మించిన వి ఎస్ ఎస్ కన్వెన్షన్ మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర మొత్తం సిద్దిపేట వైపు చూస్తుందని,



కోమటి చెరువు చూడడానికి రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నారని, ఈ చెరువు కోమటి వారి పేరు మీదనే ఉందని, దేశానికి ఆదర్శంగా నిలిచిన మిషన్ భగీరథను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గజ్వేల్ దగ్గరలో ఉన్న కోమటి బండ వద్దనే ప్రారంభించారని, సిద్దిపేట సేట్లు బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో ఈ సంక్షేమ భవన నిర్మాణానికి ఏడు కోట్ల పైగా నిధులు అందించినట్లు తెలిపారు. నేటి మధ్యాహ్నం మూడు గంటలకు రైలును సిద్దిపేట నుంచి ప్రారంభించుకుంటున్నామన్నారు. 5న వేయి పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించుకు ంటున్నామని, ఇక్కడ అన్ని రకాల ఆపరేషన్లు జరుగుతాయని అన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే బిగల గణేష్ , రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్‌లు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారిని ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు , సంఘం నాయకులు అంజయ్య, రాములు, నందిని శ్రీనివాస్, లక్ష్మణ్, అశోక్, గంప శ్రీనివాస్, రత్నాకర్, రామచంద్రరావు, శ్రీనివాస్, రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మనందరి బాధ్యత..

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

స్వచ్ఛతే మన అందరి బాధ్యత అని బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. సోమవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతహి సేవ ముగింపు సభను ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గత 15 రోజులుగా మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయా శాఖల అధికారులు, ప్రతినిధులు స్థానికులను గుర్తించి ఘనంగా సన్మానించడమే కాకుండా ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ... ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతను పాటించి మునిసిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ స్వచ్ఛతకు కృషి చేస్తున్న సఫాయి కార్మికులను ప్రశంసించారు. అనంతరం మున్సిపల్ స్వచ్ఛ సేవ అంబాసిడర్ రోజీ నీ కమిషనర్ సంగారెడ్డి తో కలిసి చైర్పర్సన్ ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వార్డులలో సేవా కార్యక్రమాలలో పాల్గొన్న కౌన్సిలర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్వో శ్రీధర్, మేనేజర్ నిర్మల ,శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు మహిళలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి
- ఘనంగా ముగిసిన జివిఆర్ఎస్ స్మారక ఛాంపియన్షిప్ పోటీలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 9వ జాతీయస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమానికి గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడుతూ విద్యార్థి దశనుండే చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం మినీ స్టేడియాలు నిర్మించడంతోపాటు, క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

చందా శ్రీధర్‌కు డాక్టరేట్





నవతెలంగాణ-సంగారెడ్డి

మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడ్ సమరిటన్ తీయోలోజికల్ సెమినరీ యూనివర్సిటీ వారు సంగారెడ్డి పట్టణానికి చెందిన చంద శ్రీధర్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రేసిడెంట్‌గా సమాజంలో చేసిన సేవలకుగాను గౌరవ డాక్టరేట్ ను హైదరాబాద్ సిటీ కల్చరల్ సెంటర్‌లో, సముద్రాల వేణుగోపాలా చారీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, మల్కాజ్గిరి జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా నాయకులు, స్థానికి ఆర్య వైశ్య సంఘ నాయకులు, బంధుమిత్రులు అభినందనలు తెలియచేసారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ

గాంధీ విగ్రహనికి వినతి పత్రం అందజేసిన సిఐటియు నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ఆశ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు 28,000 మంది పనిచేస్తుంటే వారికి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా పారితోషకాల పేరుతో తక్కువ వేత్తనాలు ఇస్తున్నారని అన్నారు..ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ, పని బారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రజిత, వాణి, శోభారాణి, అనిత,అనసూర్య, స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి వైపు బయ్యారం గ్రామం







నవ తెలంగాణ-గజ్వేల్

నియోజకవర్గంలోని అభివృద్ధిలో మార్కు సాధించిన గ్రామం ఉందంటే గజ్వేల్ మండలం బయ్యారం గ్రామం అని చెప్పాలి. ప్రగతివైపు గ్రామం పరుగులు తీస్తుంది. బయ్యారం గ్రామానికి సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన మద్దూరి శ్రీనివాస్ రెడ్డి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు అత్యంత సన్నిహిత ప్రజా ప్రతినిధిగా ముందుకు సాగుతున్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అడిగిందే తడువుగా అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ గ్రామానికి నిధుల కొరత లేదని చెప్పాలి. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం ఇస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో బయ్యారం గ్రామం ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండటం వల్ల ఇన్ని నిధుల మంజూరుకు అవకాశం కలిగిందని గ్రామస్తులు అంటున్నారు. గజ్వేల్ మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా అత్యధికంగా అభివృద్ధి చెందిన గ్రామపంచాయతీగా బయ్యారం గ్రామం పేరుంది. గ్రామంలో ప్రజలకు ముఖ్యంగా పెళ్లిళ్ల పేరంటాలకు కావలసిన సౌకర్యాలు ఫంక్షణాలను ఏర్పాటు చేశారు. మినీ సచివాలయం గ్రామపంచాయతీ అందరిని ఆకర్షిస్తుంది.

గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు

గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో అభివృద్ధి పనులు పరిశీలిస్తే రూ.75 లక్షలు గ్రామ పంచాయతీ భవనం, కోటి రూపాయలతో ఫంక్షన్ హాల్ , రూ.15 లక్షలతో గ్రంథాలయం, రూ.28 లక్షలతో అంబేద్కర్ భవనం నిర్మాణమయ్యాయి. అదేవిధంగా కురుమ సంఘంకు రూ. 28 లక్షలు, డిజిటల్ క్లాస్ గదులకు ఎనిమిది లక్షలు, రెడ్డి కమ్యూనిటీ హాల్‌కు 15 లక్షలు, మురికి కాళ్లకు రూ.30 లక్షలు, సీసీ రోడ్లకు సుమారు రూ. 80 లక్షలు, పల్లె ప్రకృతికి మూడున్నర లక్షలు, డంప్ యాడుకు రెండున్నర లక్షలను కేటాయించారు. గ్రామపంచాయతీలో 200 లైట్ల వరకు వేయించారు. విద్యుత్ స్తంభాలు 25 వరకు బిగించారు. ఓపెన్ జూన్ మూడున్నర లక్షలు, డంప్‌యార్డు రెండున్నర లక్షలు, పల్లె ప్రకృతి మూడున్నర లక్షలు, అంబేద్కర్ భవనం 28 లక్షలు, కురుమ సంఘం 28 లక్షలు, సిటిజన్ 8 లక్షలు, డిజిటల్ క్లాసులు ఎనిమిది లక్షలు, రెడ్డి కమ్యూనిటీ హాల్ 15 లక్షలతో పనులను పూర్తి చేశారు. మంగళవారం మంత్రి హరీష్ రావు రానున్న సందర్భంగా ఒక పండుగ వాతావరణాన్ని గ్రామస్తులు సృష్టించారు. గ్రామం అంతా పచ్చని తోరణాలతో శోభితం చేశారు. గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, కృషి చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నేడు ప్రారంభించనున్న మంత్రి హరీష్ రావు



ప్రజా దీవనే అభివృద్ధి

సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభిస్తూ మరికొన్ని కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో మంత్రి హరీష్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు స్వాగతం పలుకుతున్నామన్నారు. బయ్యారం గ్రామంలో పండగ వాతావరణం కనిపించిందన్నారు. ప్రజల సహకారం మరువలేని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజలు ఎంతో సహకారం ఇస్తున్నారని ఆయన చెప్పారు. గ్రామంలో మొత్తం 2000 జనాభా 15 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. 3000 వరకు పింఛన్లు ఉంటాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి పోటీ చేస్తుండడంతో బయ్యారం గ్రామంలో ప్రతిపక్షాల కన్నా ఎక్కువ మెజార్టీ ఇస్తామని అని చెప్పారు. ప్రతిపక్షాలు బయ్యారంలో చేసిందేమీ లేదని భవిష్యత్తులో చేసేదేమీ లేదన్నారు. అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో నిధులు సహకారం చేశామన్నారు. బయ్యారం గ్రామస్తుల సహకారం మరువలేనన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు కోహెడ ప్రసాదరావు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన జర్నలిస్టులు



నవతెలంగాణ-కోహెడ

జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు "సేవ్ జర్నలిజం" కార్యక్రమంలో భాగంగా మండల తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర గొప్పదన్నారు. అలాగే జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ జర్నలిస్ట్‌లకు కేంద్రం రైల్వే పాస్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాత్మగాంధీ జయంతి సందర్భంగా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్‌ల సేవలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, కోహెడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అర్యనపల్లి ముని, ప్రధాన కార్యదర్శి ముల్కల హరీష్, కోశాధికారి కొంకటి జితేందర్, ఉపాధ్యక్షులు రాగుల సతీష్, ర్యాకం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు వట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వడ్డెపల్లి ప్రశాంత్, కార్యవర్గ సభ్యుడు మీర్జాపురం సంపత్‌చారి, లింగం, వివిధ పార్టీల నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, బందెల కిషన్, వేల్పుల వెంకటస్వామి, పేర్యాల సాగర్‌రావు, గాజుల వెంకటేశం, దూలం శ్రీనివాస్‌గౌడ్, కరివేద నర్సింహారెడ్డి, శంకర్, నంగునూరి శ్రీనివాస్, గూడ స్వామి, వేల్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

జర్నిలిస్ట్ సమస్యలను పరిష్కరించా లని ఇండియా జర్నలిస్ట్ యూనియన్ టియు డబ్ల్యూజె,ఐజెయు సిద్దిపేట జిల్లా శాఖ ఆదేశాల మేరకు సేవ్ జర్నలిజం నిరసన కార్యక్రమాలో భాగంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు. అనంతరం మండల కేంద్ర మైన తొగుటలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉళ్లెం గల



సాయి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఒక వైపు తాము పనిచేస్తున్న సంస్థల యాజమాన్యాల నుంచి, సమాజంలోని కొన్ని వర్గాల శక్తుల నుంచి అనేక ఒత్తిడిని ఎదుర్కొంటు వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు కూడా సమాజంలో ఒక భాగమనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. పనిచేసే సంస్థల యాజమాన్యాలు కనీస వేతనాలు కూడా ఇవ్వకపోవడం వల్ల జర్నలిస్టులు తమ కుటుంబాలకు మూడు పూటలా తిండి పెట్టలేని దుర్భర పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు,డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె-ఐజేయూ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్వాల కృష్ణ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నరేష్ రెడ్డి,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్య దర్శి జూపల్లి నరసింహులు,మాదాసు నాగార్జున పాల్గొన్నారు.

వేదికలు వేరైనప్పటికీ ఇద్దరి టార్గెట్ కాంగ్రెస్ ఒక్కటే

మళ్లీ అధికారంలోకి రామని తెలిసే హామీలు
మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వేదికలు వేరైనప్పటికీ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇద్దరు కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటును తప్పు పట్టిన నరేంద్ర మోడీకి మద్దతు ఇస్తున్న తెలంగాణ బిజెపి నాయకులు డిఎన్ఏ పరీక్ష చేయించుకోవాలన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు పై 9 సంవత్సరాల తరువాత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రకటన పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు ఈ పార్టీలు మళ్లీ అధికారంలోకి రావని తెలిసే ఎన్నికల ముందు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. విభజన హామీలు నెరవేర్చలేని నరేంద్ర మోడీ తెలుగులో రెండు ముక్కలు మాట్లాడి ఈ తెలంగాణ కు ఏదో చేస్తున్నట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్ర



మంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, మండల అధ్యక్షుడు బంక చందు, జంగపల్లి ఐలయ్య, వెన్న రాజు, చిత్తారి రవీందర్ పద్మ, కాశబోయిన రవి, ఆవుల వెంకట్ రాజ్, పత్తి పాక త్రిమూర్తి పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సన్మానించిన ఫ్యాక్స్ చైర్మన్



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన పొన్నం అంజయ్య, ముంజ సంపత్, చుంచు శ్రీనివాస్‌లను సోమవారం కోహెడ గ్రామపంచాయితి కార్యాలయంలో సర్పంచ్ పేర్యాల నవ్యదేవేందర్‌రావు, పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావులు శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాద అశోక్, వార్డు సభ్యులు ర్యాగటి బాబు, కందాల వెంకటేష్, వేల్పుల వెంకటస్వామి, బండ జగన్ యాదవ్, నాయకులు బబ్బురు శ్రీనివాస్, తేలు యాదగిరి, వేల్పుల జాన్, వేల్పుల శంకర్, ఆరె జగదీష్, ఏఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్తలు, సీఏలు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ నూతన అధ్యక్షుల నియామకం



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజక వర్గంలో నూతన ఎన్ఎస్ యుఐ మండలాల అధ్యక్షులను ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ నియమించారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కో-ఆర్డినటర్ దాసరి రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షునిగా గ్యార రఘుపతి, చిన్నకోడూర్ మండల అధ్యక్షునిగా వాసరి అజయ్, నంగునూర్ మండల అధ్యక్షునిగా పిల్లి మహేష్ , నారాయణరావుపేట మండల అధ్యక్షునిగా బోకురి అనిల్ ఎన్నికైనట్లు తెలిపారు. వారిని సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్, నాయకులు రాకేష్, సంతోష్, భాను తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ కాలనీలో బోర్ మోటార్ ప్రారంభం



నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సీఎంఆర్ కాలనీలో మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసిన సింగిల్ ఫేస్ బోర్ మోటర్‌ను సోమవారం కాలనీవాసులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగుంట మండలంలో మండల పరిషత్ నిధుల నుండి ఇప్పటి వరకు 27 సింగిల్ బోరు మోటర్లను వివిధ గ్రామాలకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రఘురాములు, వీరేశం, ఆది సురేందర్, సుధాకర్, సిద్ధం రెడ్డి, మురళి, డాక్టర్ రెడ్డి, ప్రసాద్, నాగ కృష్ణ, రాజేష్, సత్యం, మహేష్, అమర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న, ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల కేంద్రం మెదక్ రోడ్లో పోలీస్ స్టేషన్ ఎదురుగా రైల్వే గేటు పక్కన మల్లన్న దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం గుడి నిర్మాణానికి సోమవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాం, యాదవ సంఘం నాయకులు గొల్ల సత్తయ్యలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు సంద్రు గు స్వామి, కోమండ్ల నారాయణరెడ్డి, అయిత పరంజ్యోతి, వెంకట్ రెడ్డి, రాజేష్, అన్నం రవి, సంద్రు గు రవి, గొట్టాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సునితా రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సత్తెమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి కొప్పులపల్లి గ్రామంలో గల సత్యమ్మ ఇంటిని సందర్శించి సత్యమ్మ కొడుకు బారాస సీనియర్ నాయకుడు కిషన్ గౌడ్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యాన్ని చెప్పారు. ప్రతి మానవులకు మరణం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాసాయిపేట మాజీ సర్పంచ్ నాగరాజు మాసాయిపేట పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో చేరిలా గ్రామంలో సోమవారం అయ్యప్ప మహా పడిపూజ అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు 41 రోజులు పాటు దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములు చేరిలా గ్రామానికి చెందిన అనిల్ కన్నె స్వామి ఇంట్లో స్థానిక గురుస్వామి మల్లేశం వెంక రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అయ్యప్ప స్వామికి అభిషేకాలు అర్చనలు భక్తి గీతాలు భజన కీర్తనలతో మహాబలి పూజ హెూరెత్తించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శ, ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల పరిధి రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మద్దూరి సాయిలు,పేరట్ల పెంటవ్వ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ పిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ వన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి, బియ్యం, ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు బి.పెంటారెడ్డి సీనియర్ నాయకులు శీనంరెడ్డి, రావిపల్లి శ్రీధర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, బలరాం, రమేష్,చిట్టోజిపల్లి నర్సింలు,బాబు, కనకరాజు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని శ్రీకాంత్, కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట



మండలంలోని చందాయిపేట గ్రామంలో చాకలి ఈశ్వరమ్మ మరణించారు. సోమవారం వారి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజు పరామర్శించి, దశదినకర్మకు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

నవ తెలంగాణ- గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలని ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సీ ఐ టీ యూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగవ రోజు తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యూ జిల్లా కమిటీ సభ్యులు సందీటి రంగారెడ్డి అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీ, అమృత, యాదమ్మ, రెహనా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

జనగామలో మరోసారి అవకాశం ఇవ్వాలి

నవ తెలంగాణ- కొమురవెల్లి

సీఎం కేసీఆర్ తనకు టికెట్ ఇచ్చి మరోసారి అవకాశం కల్పిస్తే.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం కొమురవెల్లి మండలంలోని కిష్టంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే.. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఎంపీలుగా ఉన్న రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలకు ధైర్యం ఉంటే రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టంపేట సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్, ఎంపీపీ తలారి కీర్తన, జడ్పీటీసీ సిద్దప్ప, ఉప సర్పంచ్ అయిలయ్య, ఎంపీటీసీ బందెల దుర్గారెడ్డి, రైతు సమన్వయ సమితి నాయకుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర బాబును విడుదల చేయాలని ఒక్క రోజు దీక్ష



నవతెలంగాణ-చేర్యాల

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని విడుదల చేయాలని కోరుతూ చేర్యాల పట్టణానికి చెందిన టీడీపీ రాష్ట్ర నాయకుడు ఒగ్గు రాజు తన నివాసంలో సోమవారం ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఒగ్గు రాజు మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు సుమారు 45సంవత్సరాల రాజకీయ జీవితం లో మచ్చ లేని నాయకుడన్నారు. వెంటనే చంద్ర బాబు పై పెట్టిన కేసులను కొట్టి వేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ముదిరాజ్ బిసి గర్జన ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ జగదేవపూర్

గజ్వేల్ పట్టణంలో ఈ నెల 4న చేపట్టిన ముదిరాజ్ సింహ గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని నియోజకవర్గ ముదిరాజ్ జేఏసీ నాయకులు గుంటుక శ్రీను, రాగుల రాజు పిలుపునిచ్చారు. జగదేవపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం ఎదుట సోమవారం గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు ప్రతి గ్రామం నుండి వందల సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల యూత్ అధ్యక్షుడు సురేష్ ,మహిళా మండల అధ్యక్షురాలు జయమ్మ మండల ముఖ్యసలహా దారుడు బలరాం మండల కోశాధికారి కొంపెల్లి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు పిట్టల నర్సింలు మండల యూత్ ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ సర్పంచ్ మంజుల రమేష్ జగదేవపూర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని గ్రామ పరిశుభ్రత కోసం ఏడాదిలో సుమారు 200 గంటల శ్రమదానం చేయాలని సర్పంచ్ ద్యావనపల్లి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహనికి సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపీటీసీ గుభిరే శారధ కలిసి పూలమాలలు వేసి నివాలర్పించారు. పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కవ్వంపల్లి ఘన నివాళులు..

కరింనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మానకొండూర్ నియోజకవర్గ ఇచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాలర్పించారు.నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి,పులి కృష్ణ,చెప్యాల శ్రీనివాస్, మంకాల ప్రవీన్,జనాగం శంకర్,బండిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో..

ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహనికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాలర్పించారు.ఎస్టీయూ,డీటీఎఫ్,వడ్లకొండ శ్రీనివాస్, పుల్లూరీ ప్రభాకర్,రామంచ రవీందర్ పాల్గొన్నారు.

పలు డిమాండ్ల సాధనకు జర్నలిస్టుల నిరసన



నవ తెలంగాణ-సిద్దిపేట

దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై, పత్రికా, మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయ) సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. సేవ్ జర్నలిజం పేరిట దేశవ్యాప్తంగా గాంధీ జయంతి రోజున నిరసన కార్యక్రమానికి పిలుపు ఇవ్వగా సిద్దిపేట లో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ నుండి మున్సిపల్ ఆఫీస్ మీదుగా గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వించారు. గాంధీ విగ్రహం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రంగాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల, పత్రికా, మీడియా సంస్థల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణిని అనుసరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పెద్ది సుభాష్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రఘునందన్, నెల్లుట్ల వెంకట రమణారావు, యాదవ రెడ్డి, సంజీవరెడ్డి, ఆకుల పాండు, మజ్జు, ఫయాజ్ హఫీజ్, యూసుఫ్, సీనియర్ జర్నలిస్టులు కత్తుల శ్రీనివాస్ రెడ్డి, చిటుకుల మైసారెడ్డి, యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి రంగదాం పల్లి శ్రీను, రామకృష్ణ, స్వామి, సతీష్, సాజిద్, కార్యవర్గ సభ్యులు జీకురు పరమేశ్వర్, పాతర్ల వెంకటేశ్వర్లు, సతీష్, స్వామి, రజనీ కాంత్ , ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్టులు మహేష్ ,ఐత శ్రీను, రాంరెడ్డి, రాజబాబు, ఇంద్ర శేఖర్, రాము, స్వామి, సాయి, వంశీ, దయనంద్, శ్రీకాంత్, శ్రీనాథ్, వీడియో జర్నలిస్టు లు గిరి,వెంకట్, చందు ,ఫోటో జర్నలస్టులు బింగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా నుంచి వందలాది మంది తరలి రావాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 17 న గజ్వేల్ లో భారత్ స్వా భిమాన్ ట్రస్ట్ ముఖ్య కేంద్రీయ ప్రభారి పూజ్య స్వామి పరమార్థ దేవ్ జి పర్యటన ఉంటుందని, జిల్లా నుంచి వందలాది మంది కార్యకర్తలు తరలిరావాలని పతాంజలి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నందనం కృపాకర్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కార్య కర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గజ్వేల్ లో జరిగే యోగ శిబిరంలో, వర్గల్ లో జరిగే కార్యకర్తల సమావేశం లో అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగ టీచర్లు పెద్ది మనోహర్, ప్రభుదాస్, శ్రీనివాస్, సతీష్, మల్లేశం, సురేష్ లు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ కొమురవెల్లి : కొమురవెల్లి లో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కృతజ్ఞతగా మండల కేంద్రంలో సోమవారం ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు క్షీరాభిషేకం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు దండ్యాల వెంకటరెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేష్ యాదవ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగు సురేష్ గౌడ్,అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొడుగం కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు స్వాములపల్లి భిక్షపతి, గన్నెబోయిన శ్రీనివాస్, సనాది కరుణాకర్,సోషల్ మీడియా మండల కన్వీనర్ జనగామ తిరుపతి,దళిత మోర్చా మండల అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లి బాబు,బీజేయం మండల ప్రధాన కార్యదర్శి దుంబల శివ గౌడ్ ,కటకం అమరెందర్, సందీప్, హరికృష్ణ, అనిల్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కోహెడ : మండల కేంద్రంతో పాటు మండలంలోని తంగళ్ళపల్లి, తీగలకుంటపల్లి, కూరెళ్ళ, పలు గ్రామాలలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, గ్రామపంచాయితి కార్యాలయంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పేర్యాల నవ్యదెవేందర్‌రావు, అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని పులువురు కొనియాడారు. ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దెవేందర్‌రావు, వైస్‌ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సర్పంచ్‌లు మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి, గాజుల రమేష్, పాము నాగేశ్వరి శ్రీకాంత్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు జ్యోతిశ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మయ్య, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు జాలిగాం శంకర్, ఉపసర్పంచ్ యాద అశోక్, పోలవేని కుమారస్వామి, పాల్గోన్నారు.

కోహెడ అభివృద్ధికి నిధుల మంజూరిపట్ల హర్షం

నవతెలంగాణ-కోహెడ : కోహెడ మండలంలోని గ్రామాల అభివృద్ధికి ఈజీఎస్ నిధుల ద్వారా ఒక కోటి 25 లక్షల రూపాయల నిధులు మంజూరి కావడం పట్ల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పేర్యాల నవ్య దేవెందర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కోహెడ గ్రామపంచాయతీ దుకాణ సముదాయముల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌లకు నిధులు మంజూరి చేయాలని ఇచ్చిన వినతిపత్రాన్ని వారు పరిశీలించి నిధులను మంజూరి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

కుల వృత్తులకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-చేర్యాల : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని రెండవ వార్డు పెద్దమ్మ గడ్డ కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టే వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యా ల బాల నర్సయ్యలు పాల్గొన్నారు.